ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నెల్లూరు fb.com/vaartha
PUBLISHED FROM NELLORE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 207, పేజీలు : 10+4 వెల : 6.50

గుజరాత్ సర్కార్‌కు 'సుప్రీం' నోటీసులు 5వ

బయోకాన్ లంచం కేసులో సిబిఐ ఛార్జిషీటు దాఖలు

# అన్నివర్గాలకు సమప్రాధాన్యం

● బడుగు, బలహీన వర్గాలను పేదరికానికి దూరంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం ● నేతన్న నేస్తం లబ్ధిదారులకు నాలుగో విడత నిధులు జమ ● మచిలీపట్నం పోర్టుకు గ్రీన్ సిగ్నల్ ● ఆప్కో ద్వారా నేతన్నలకు రూ. 393.30 కోట్ల చెల్లింపులు



లబ్ధిదారులకు చెల్లింపులకు సంబంధించి భారీ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు,బలహీన వర్గాలు పేదరికానికి దూరంగా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అందుకే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.స్థానిక పాలనా వ్యవస్థలోను,ప్రభుత్వంలోను ఈ వర్గాలకు 70శాతానికిపైగా ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.గత ప్రభుత్వాలు ఒక సామాజిక వర్గానికి ప్రాధాన్యతను ఇస్తే తమ ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రాముఖ్యతను ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు ఒక కూటమిగా ఏర్పడి దోచుకో, పంచుకో, తినుకో (డిపిటి) అనే రీతిలో వ్యవహారించాయన్నారు.తమ ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రజందరికి సంక్షేమాన్ని అందిస్తుందన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత ద్వారాసామాజిక న్యాయంలో సరికొత్త అధ్యయానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.మచిలీపట్టణంలో పోర్టు నిర్మాణానికి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.త్వరలోనే పోర్టు శంకుస్థాపనకు వస్తానన్నారు." వైఎస్సార్ నేతన్న నేస్తం,నేతన్నకు ఆపన్నహస్తం" కార్యక్రమం కింద ప్రభుత్వం ప్రతి ఏటా అర్హులై ఉండి సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.24,000 అందజేస్తోంది.గురువారం నేతన్న నేస్తం నాలుగవ విడుత కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా పెడన పట్టణం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా 80.546 మంది చేనేత కార్మికులకు రూ.193.31 కోట్లు మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కడం ద్వారా వారి,వారి ఖాతాల్లో జమచేసారు.నేతన్నలకు చెల్లింపు మొత్తాలకు సంబంధించి భారీ నకలు చెకు ్కను ఆవిష్కరించారు.సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను సీఎం జగన్ ప్రారంభించారు.స్టాల్స్ పరిశీలించారు.మగ్గంపై కూర్చుని నేతనేసారు.అంతకు ముందు సభలో ఆయన ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్య సమరాన్ని ఒక మగ్గం మార్చేసిందన్నారు.మననేత,మన చేనేత అన్నది గొప్పదైన మన సంస్కృతి,మన చరిత్రకు, మన స్వాతంత్ర్యపోరాటాలకు నిదర్శనాలుగా నిలిచాయన్నారు.గతంలో ఏ ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలువలేదన్నారు.నేతన్నల జీవితాలను తన పాదయాత్రలో గమనించానన్నారు.ఆ సందర్భంలో తాను ఇచ్చిన వాగ్దానం మేరకు గతంలో ఏ ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలవలేదన్నారు. నేతన్నల జీవితాలను మెరుగు పర్చేందుకు, తాను ఇచ్చిన మాటను అనుసరించి ఇప్పటి వరకు వైఎస్సార్ నేస్తం పథకం ద్వారా లబ్ధిదారులకు రూ.776.13 కోట్లు సాయం అందించామన్నారు.ఈ లెక్కన ఒక్కో నేతన్న కుటుంబానికి రూ.96వేల సాయం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందించిందన్నారు.మొత్తంగా వివిధ రీతిల్లో రూ.2,049కోట్లు వ్యయం చేసామన్నారు. నేతన్నలపై తన ప్రేమకు నిదర్శనంగా నేతన్న నేస్తం కార్యక్రమాన్ని కచ్చితంగా తన పుట్టిన రోజున ప్రారంభించానన్నారు.భారత దేశ చరిత్రలో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా ఇలాంటి కార్యక్రమం లేదన్నారు.గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా సాయం అందించలేదని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అన్నారు. చేనేత కార్మికులకు తాము అందిస్తోన్న ఆర్థిక సహాయంతో తమ మగ్గాలను డబుల్ జాకార్డ్,జాకార్డ్ లిఫ్టింగ్ మిషన్, తదితర ఆధునిక పరికరాలతో అప్‌గ్రేడ్ చేసి కొత్త డిజైన్‌లతో నాణ్యమైన వస్త్రాలను ఉత్పత్తి చేయడం వల్ల 2018-19లో రూ.4,680లు ఉన్న ≫2



## వేగంగా సాగుతున్న భారత్ అభివృద్ధి

### 2047 నాటికి ప్రపంచదేశాల్లో భారత్ నం.1: ప్రధాని మోడీ

**తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 25 ప్రభాతవార్త :** భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలియజేశారు. తిరుపతి తాజ్ హోటల్‌లో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ కార్మిక సదస్సులో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, రామేశ్వర్ తేలి, అన్ని రాష్ట్రాల కార్మిక మంత్రుల నుద్దేశించి వర్చ్యువల్ విధానం ద్వారా దేశంలోని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల కార్మిక మంత్రులనుద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ మొదటగా శ్రీ వెంకటేశ్వర స్వామిని నమస్కరిస్తూ ప్రారంభోపన్యాసం చేశారు. అమృత్ కాల్‌లో అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించాలనే భారత దేశ కలలు, ఆకాంక్షలను సాకారం చేయడంలో భారత శ్రామికశక్తికి మహత్తర పాత్ర ఉందన్నారు. గత ఎనిమిదేళ్లల్లో ప్రభుత్వం భానిసత్వ కాలపు చట్టాలను రద్దు చేయడానికి, బానిస మనస్తత్వాన్ని ప్రతిబింబించే చర్యలు దునుమడానికి చొరవ తీసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్మిక మంత్రిత్వశాఖ అమృత్ కాల్‌లో 2047 సంవత్సరానికి సాకారమయ్యే తన దూరదృష్టి ప్రణాళిక సిద్ధం చేస్తోందని తెలిపారు. మహిళల శ్రామికశక్తి భాగస్వామ్యానికి అవకాశాలుగా అనువైన కార్యాలయాల వంటి వ్యవస్థలను మనం ఉపయోగించుకోవచ్చు నన్నారు. సంఘటిత, అసంఘటిత రంగానికి చెందిన కోట్లాది మంది కార్మికుల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రధాన మంత్రి శ్రమ్-యోగి మాన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా ≫2

## తెలుగు రాష్ట్రాలనుంచి నలుగురు ఉత్తమ టీచర్లు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముగ్గురు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయులకు ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు కేంద్ర విద్యా శాఖ 46 మందిని ఎంపిక చేసింది. అందులో ఇద్దరు తెలంగాణకు చెందిన వారు ఉన్నారు. వారిలో ఒకరు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన టిఎన్ శ్రీధర్ ఉండగా.. ములుగు జిల్లాకు చెందిన అబ్బాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కందాల రామయ్య ఉన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి చెందిన ప్రిన్సిపల్ సునీతా రావు కూడా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి కృష్ణా జిల్లాలోని అసన్‌రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డాక్టర్ రవవి అరుణ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికయ్యారు. వీరికి ఉపాధ్యాయుల దినోత్సవం అయిన సెప్టెంబర్ 5న ఢిల్లీలో అవార్డును ప్రధానం చేయనున్నారు. అవార్డు సందర్భంగా రూ. 50,000 నగదుతోపాటు రజతం మెడల్‌ను అందించనున్నారు.

## తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు

**సచివాలయం ఆగస్టు25, ప్రభాతవార్త:** గత రెండు దశాబ్ధాలుగా తెలుగు భాషాభిమానుల చిరకాల కోరిక అయిన తెలుగు భాషా ప్రాధికార సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర అధికార భాషా సంఘం ఛైర్మన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. గురువారం అమరావతి సచివాలయంలో నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధికార భాషా సంఘానికి లేనటువంటి విశేషమైన అధికారాలను ప్రభుత్వం సంస్థకు కట్టబెట్టిందన్నారు. తెలుగును అధికార భాషగా అమలు చేయనటువంటి అధికారులు, శాఖాధిపతులు, సంస్థలపై జరిమానాలు, జైలు శిక్షలు విధించే అధికారం ఈ తెలుగు భాషా ప్రాధికార సంస్థకు ఉందన్నారు. సెప్టెంబరు మొదటి వారం నుంచి ఈ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రతి జిల్లాకు వెళ్లి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సదరు జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థకు ఉన్న విశేష అధికారాలను వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**తెలుగు భాషా వికాసానికి, పరిరక్షణకు ముఖ్యమంత్రి నిర్ణయాలు అమోఘం**

తెలుగు భాషకు, భాషా వికాసానికి, పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి తీసుకోలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో తలుపులు మూసేసి అస్తిత్వమే లేకుండా చేసిన తెలుగు అకాడమీని సీఎం జగన్ పునరుద్ధరించా రన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు తెలుగు ప్రాచీన భాష హోదా వచ్చిందన్నారు. మైసూరులో ఉన్న భారతీయ భాషల విద్యాలయం లోనే తెలుగు భాష ప్రాచీన అధ్యయన కేంద్రం కొనసాగిందని తెలిపారు. అయితే తమిళ భాషకు ప్రాచీయ భాష హోదా వచ్చినప్పుడు అక్కడి ముఖ్యమంత్రి కరుణానిధి తమిళ భాష ప్రాచీన కేంద్రాన్ని చెన్నైకు తీసుకుపోయరన్నారు. సిఎం జగన్ చొరవతో తెలుగు భాష ప్రాచీన అధ్యయన కేంద్రాన్ని నెల్లూరుకు తరలించడం జరిగిందన్నారు.



గురువారం మీడియాతో మాట్లాడుతున్న అధికార భాషా సంఘం ఛైర్మన్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

## చివరగా 5 కీలక కేసులపై విచారణ

### ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ ముందువరకు కీలక తీర్పులిచ్చిన ఎన్వీ రమణ

### నేటితో ముగియనున్న పదవీ కాలం



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ శుక్రవారం పదవీవిరమణచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆయన పదవీవిరమణకు ముందురోజు పలు కీలక కేసులను విచారించారు. బిల్కిస్ బానో అత్యాచార దోషులకు క్షమాభిక్ష ప్రసాదించడంపై సుప్రీంకోర్టులో దాఖలయిన కేసును ఆయన విచారణకు స్వీకరించారు. 2002లో గుజరాత్ అల్లర్ల సందర్భంగా ముస్లిం మహిళ బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిగింది. అయితే ఈకేసులో జీవితఖైదుపడిన 11 మందిని ఇటీవలే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్షమాబిక్ష కింద విడుదలచేసారు. దాంతో గుజరాత్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈక్రమంలో సిపిఎం మహిళా నేత సుభాషిణి ఆలీ, పాత్రికేయురాలు చిత్రనిర్మాత రేవతి లాల్, మాజీ ఫిలాసఫీ ప్రొఫెసర్, ఉద్యమకారణి రూప్‌రేఖావర్మలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరు దాఖలుచేసిన పిటిషన్‌ను చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ, అజయ్ రస్తోగి, జస్టిస్ విక్రమ్‌నాథ్‌లతోకూడిన ధర్మాసనం నేడు విచారించింది. గుజరాత్‌ప్రభుత్వానికి నోటీసులుజారీచేసింది. ఈ 11మంది దోషులను ఈ కేసులో వాదులుగాచేర్చాలని స్పష్టంచేసారు. అలాగే ఇజ్రాయిల్ కంపెనీనుంచి భారత ప్రభుత్వం కొనుగోలు చేసిన పెగాసస్ సాఫ్ట్‌వేర్‌సాయంతో ప్రముఖుల ఫోన్లపై నిఘా వేస్తున్నారని కొంతకాలం కిందట తీవ్రదుమారం రేగింది. కేంద్రం నిఘా నేత్రం కింద అనేకమంది విలేకరులు, రాజకీయపార్టీలనాయకులు, సామాజిక ఉద్యమకారులు, న్యాయవాదులు అధికారులు ఒక సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఇతరులు కూడా ఉన్నారంటూ ఆరోపణలు వినిపించాయి. పెగాసస్ కుంభకోణంలో నిగ్గు తేల్చేందుకు సుప్రీంకోర్టు ముగ్గురుసభ్యులతోనిపుణుల కమిటీని కూడా ఏర్పాటుచేసింది. ఈ కేసుకు సంబంధించిన విచారణను కూడా ఎన్వీరమణతో ఉన్న బెంచ్‌చేపట్టింది. తాము పరీక్షించిన 29 మొబైల్‌ఫోన్లలో పెగాసస్ స్పైవేర్ కనిపించలేదని ముగ్గురుసభ్యుల నిపుణుల కమిటీ సుప్రీంకోర్టుకు నివేదించింది. అయితే ఆ 29 ఫోన్లలో ఐదు ఫోన్లలో ఓమాల్వేర్‌కనిపించిందని, కానీ అది పెగాసస్ స్పైవేర్‌కాదని సుప్రీంకోర్టుకు నివేదించింది. అదేసమయంలో కేంద్ర ప్రభుత్వం తాము ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీకి సహకరించలేదన్న విషయం కూడా సుప్రీం గుర్తించింది. ఈ నివేదికను సుప్రీంకోర్టు వెబ్‌పోలట్‌లోకి అప్‌లోడ్‌చేసే అవకాశంఉందని ఎన్వీరమణ ధర్మాసనం సూత్రప్రాయంగాతెలిపింది. కాంగ్రెస్‌నేత చిదంబరం కేంద్ర హోంమంత్రిగా ఉన్న ≫2

## పసిపిల్లల విక్రయం కేసులో డాక్టర్ ఉమాశంకర్

### ఎఫ్ఐఆర్ నమోదు

**గుంటూరు క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** పసిపిల్లల విక్రయంకు సంబంధించిన కేసులో మాజీ మంత్రి కుమారుడు పేరు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. చిన్నారుల విక్రయాలకు సంబంధించి ఈ ఏడాది జూన్ నెలలో ఏలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో మొత్తం 11 మందిని గుర్తించి వారిలో ఇప్పటికే 10 మందిని అరెస్ట్ చేశారు. 11వ వ్యక్తిగా మాజీ మంత్రి శనక్కాయల అరుణ కుమారుడు డాక్టర్ ఉమాశంకర్ పేరును పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. కేసుకు సంబంధించి బుధవారం ఏలూరు పోలీసులు గుంటూరువచ్చారు. కొత్తపేట పోలీసుల సాయాన్ని కోరారు. వారితో కలసి పోలీసులు ఉమాశంకర్‌ను అరెస్ట్ చేయడం కోసం కొత్తపేటలోని అహల్య నర్సింగ్ హోమ్‌కు వచ్చారు. ఆయన లేక పోవడంతో వత్తిగా వెనుతిరిగి వెళ్లారు. తనపై కేసు ఉన్నట్లు తెలుసుకున్న అతను అప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లినట్లుగా పోలీసులు గుర్తించారు. ఎలాగైనా అతన్ని అరెస్ట్ చేయాలని ఏలూరు పోలీసులు పట్టుదలతో ఉన్నట్లు ≫2

## కుప్పం నుంచే ధర్మపోరాటం

### వైఎస్సార్సీ పతనానికి కౌంట్‌డౌన్ ఆరంభం

### జగన్, డిజిపి, పెద్దిరెడ్డి కుప్పం వస్తే తేల్చుకుందాం

### నాది ప్రజాబలం : చంద్రబాబు

**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం పట్ల వస్తున్న ప్రజావ్యతిరేకత చూసి తట్టుకోలేక వైఎస్సార్సీ శ్రేణులు పోలీసులతో ప్రజలను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కుప్పం నుంచే ధర్మ పోరాటానికి, ప్రజాపరిరక్షణకు నాంది పలుకుతానని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం కుప్పం ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్ ధ్వంసం, టిడిపి నేతలపై వైఎస్సార్సీ కార్యకర్తలు దాడులకు దిగారు. దీంతో ఆర్అండ్‌బి అతిథిగృహం నుంచి చంద్రబాబు నాయుడు బస్టాండు వరకు పాద యాత్ర నిర్వహించి నడిరోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలను ద్దేశించి మాట్లాడారు. తనను కుప్పానికి రానీయరా అని ప్రశ్నించారు. సిఎం జగన్‌రెడ్డి, డిజిపి, పెద్దిరెడ్డిలు కుప్పంకు రండి తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు.

పోలీసులు పక్కకు జరిగితే రెండు నిమిషాల్లో వైఎస్సార్సీ గూండాల కథ చూస్తానన్నారు. వైఎస్సార్సీ పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమయిందని ఖబడ్దార్ జగన్‌రెడ్డి అంటూ ఆగ్రహించారు. మీకు 60వేల మంది పోలీసులు ఉంటే నాకు 60లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని, వైఎస్సార్సీది రౌడీయిజం అయితే తనది ప్రజాబలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ దొంగల్ని తరిమికొట్టాలని ప్రజలను కోరారు. న్యాయం కోసం ప్రజా పోరాటాలను తాను ఆపే ప్రసక్తే లేదన్నారు. వైఎస్సార్సీ వీధికో రౌడీని సృష్టించిందన్నారు. కుప్పంలో తనపైనే ≫2


రక్తంతో తడిచిన జెండాను చూపుతున్న ప్రతిపక్ష నేత చంద్రబాబు


## కేంద్ర ఆర్థికశాఖతో చర్చలు సానుకూలం 2వ


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శైలజానాథ్

## రాష్ట్రంలో రాహుల్ పాదయాత్ర రాయదుర్గం నుంచి ప్రారంభం

### పిసిసి అధ్యక్షుడు డాక్టర్ శైలజానాథ్

**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో:** మరో స్వాతంత్ర్య పోరాటం లాగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నాయకత్వాన జరగబోయే భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. సాకే శైలజానాథ్ విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ పాదయాత్ర సెప్టెంబర్ 7వ తేదిన తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారి నుంచి పాదయాత్ర ప్రారంభమై జమ్ముకాశ్మీర్ వరకు సాగుతుందన్నారు. మార్గ మధ్యలో అన్ని రాష్ట్రాల వారు, అన్ని జిల్లాలవారు ఈ పాదయాత్రలో పాల్గొంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ పాదయాత్ర అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డీ హీరేహాళ్‌లో ప్రారంభమై కర్నూలు జిల్లా మాదవరంలో ముగుస్తుందన్నారు. ఈ పాదయాత్రను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో గురువారం భారత్‌జోడో యాత్ర సన్నాహక సమావేశం జరిగింది. పిసిసి అధ్యక్షులు బద్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సన్నాహక సమావేశానికి ఏపిసిసి అధ్యక్షులు డా.శైలజానాథ్‌తో పాటు ఏపిసిసి కార్యనిర్వహక అధ్యక్షులు డా.తులసిరెడ్డి, మస్తాన్‌వలి, ఏఐసిసి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ పరిశీలకుడు మయ్యప్పన్, కేంద్రమాజీ మంత్రులు పల్లంరాజు, కనుమూరు బాబురాజు, ఏఐసిసి సభ్యులు గిడుగు రుద్రరాజు, మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ తది ≫2




## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 60.36 కోట్లు |
| మరణాలు | 64.80 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 10,725 |
| మరణాలు | 36 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 298 |
| మృతులు | 0 |

# రూ.500కోట్లకు చేరిన శ్రీవాణి ట్రస్ట్ విరాళాలు!

## 1342 ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు

పి.పద్మనాభమ్/తిరుమల


Tirumala Tirupati Devasthanams
TTD Admin. Building, K.T.Road
Tirupati - 517 501.

Darshan Receipt-Tirumala

| | |
|---|---|
| Donor ID | |
| Booking No. | |
| Booked Date: 28-12-2021 | Time: 16:12:30 |
| Transaction No. | |
| Trust Name | Sri Venkateswara Aalayala Nirmanam Trust (SRIVANI TRUST) |
| Donation Amount | Rs. 10,116 |
| Primary Pilgrim Name | |
| Proof of ID: Aadhaar Card | |
| No. of Persons 1/Details | 1 Aadhaar Card, |
| Report at | VQC-1 \| Reporting Date & Time : 14-Jan-22 05:30 AM |
| Darshan Type | Beginning Break Darshan |
| Ticket Amount | 500.00 |
| Prasadam: Laddus | 1 (Free Laddus: 1) |
| NOT TRANSFERABLE | |



సనాతన హైందవ ధర్మాన్ని మరింత విస్తృతంగా వ్యాప్తి చేయడానికి, మత మార్పిడులను అరికట్టడానికి వీలుగా కార్యాచరణ రూపొందించి, ఆ దిశగా నిధుల సమీకరణకు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం ఆరంభించిన "శ్రీవాణి" ట్రస్ట్‌కు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. టిటిడి పూర్వ తిరు మల ప్రత్యేక అధికారి, ప్రస్తుత ఇఓ ఏవి ధర్మారెడ్డి మదిలో మెదిలిన మానసపుత్రిక "శ్రీవాణి" ట్రస్ట్, విఐపి బ్రేక్ దర్శనాల దళారులను నియంత్రించి, డబ్బున్న ప్రతి భక్తుడు శ్రీవాణి క్రింద విరాళాలతో బాటు విఐపి ప్రోటోకాల్ బ్రేక్ దర్శన భాగ్యం కల్పించేలా నిర్ణయించారు. ఈ పథకం క్రింద ప్రతి భక్తుడు 10వేల రూపాయలను ట్రస్ట్‌కు, అదనంగా 500 రూపాయలు విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్‌కు చెల్లిస్తారు. ఈ విరాళాలిచ్చిన దాతలకు ఆలయంలో ప్రతిరోజూ ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని విఐపి భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన తరువాత శ్రీవాణిట్రస్ట్ భక్తులను అనుమతించి కులశేఖరపడివరకు (సన్నిధిముందుకు)సాక్షాత్తు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సమీపం వరకు సంతృప్తికర దర్శనం చేయిస్తున్నారు. ఈ పథకాన్ని 2019లో టిటిడిలో ధర్మారెడ్డి ఏర్పాటుచేశారు. తొలిరోజుల్లో అంతంతమాత్రంగా ఈ ట్రస్ట్‌పై ఆసక్తిచూపిన భక్తుల సంఖ్య రోజురోజుకూ మరింత రెట్టింపయ్యింది. గత మూడుసంవత్సరాల కాలంలో దాదాపు 500కోట్ల రూపాయలు పైగా విరాళాలు శ్రీవాణి ట్రస్ట్‌కు అందాయి. ప్రతిరోజూ ఈ పథకం క్రింద వెయ్యి కిపైగానే టిక్కెట్లు జారీచేస్తున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ పెరిగితే ఈ టిక్కెట్లు 1500వరకు కూడా జారీ చేస్తారు. సాధారణరోజుల్లో తిరుమలలో ఐదారువందల వరకు శ్రీవాణి పథకం ద్వారా విఐపి బ్రేక్ దర్శనాలకు భక్తులు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌తోబాటు ఆఫ్‌లైన్‌లో కూడా శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనాలను భక్తులు బుక్‌చేసుకుని ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ప్రశాంతంగా, సాఫీగా సంతృప్తికర దేవుని దర్శనం చేసుకుంటున్నారు. గతంలో ఈ పథకం ద్వారా విఐపి బ్రేక్ దర్శనాలను ఆఫ్‌లైన్‌లోనే జారీ చేసేవారు. భక్తుల రద్దీ, ట్రస్ట్‌కు విరాళాలు కోసం ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రతినెలా శ్రీవాణి ట్రస్ట్‌పై స్వయంగా ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆలయ, దాతల విభాగం అధికారులతో సమీక్షిస్తుంటారు.

**హిందూ దేవాలయాల అభివృద్ధి లక్ష్యం:** తెలుగురాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారుల, బిసి కాలనీల్లో నివాసముంటున్న హిందువులకు హిందు మతంపై విశ్వాసం కలిగించేలా, మతమార్పిడులకు అవకాశం లేకుండా ఆలయాల నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతో టిటిడి శ్రీవాణి ట్రస్ట్‌ను ప్రవేశపెట్టారు. అంతేగాక పురాతన హిందూ దేవాలయాలు, శిథిలమైపోతున్న ఆలయాలను పునఃనిర్మించడం, ఆధునీకరించడం కోసం ఈ ట్రస్ట్ ముఖ్యఉద్దేశ్యం. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఈ ట్రస్ట్‌ద్వారా 1342 ఆయాలను నిర్మిం చేందుకు టిటిడికి ప్రతిపాదనలు అందాయి. వీటన్నిటిపై సర్వేచేపట్టి వివరాలు అందించారు. మొదటవిడతగా 120 ఆలయాలను సమరసత సేవాఫౌండేషన్ సహకారంతో నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆలయాల జాబితా, స్థల సేకరణ, ఆలయ కమిటీ ఏర్పాటు పూర్తిచేశారు. అంతేగాక ఆలయాల్లో ధూపదీపనైవేద్యాలకు ఆర్థిక సహాయం అందించి ఆలయాలకు జీవం తీసుకువస్తున్నారు. సెప్టెంబర్ 3వతేదీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణంపై విదివి ధానాలు రూపొందించి మరింతగా హిందూ ఆలయాల ఖ్యాతి ని చాటిచెప్పేందుకు అవకాశం కల్పించనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సమరసత సేవాఫౌండేషన్ సహకారంతో మొదటివిడతలో 25కోట్ల రూపాయల వ్యయంతో 502 ఆలయా లను టిటిడి నిర్మించింది. కొత్తగా నిర్మించనున్న ఆలయాలను కూడా పథకం ప్రకారం ఆరునెలల్లోపు నిర్మాణం పూర్తిచేసే దిశగా అడుగులేస్తున్నారు.


BAJAJ FINSERV

### బంగారు వస్తువులు వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL")

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

సంబంధిత మరియు సాధారణ ప్రజానీకానికి BFL ఇక్కడ తెలియచేయునది ఏమనగా గోల్డ్ లోన్ పొందే సమయంలో కస్టమర్లు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అందచేసిన బంగారు ఆభరణాలు, ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాల్లో ఉన్నవి "ఉన్నవి ఉన్నట్లుగా మరియు యథాతథంగా" ఈ క్రింది వేదికలో ఉదయం 10:00 గంటలకు వేలం వేయబడతాయి. ఈ క్రింద పేర్కొనబడిన లోన్ ఖాతాల్లో కస్టమర్లు లోన్ మొత్తాన్ని చెల్లించకపోవడం వలన లేదా నోటీసుల్ని పునరావృతం చేస్తున్నా కూడా కావల్సిన సెక్యూరిటీ డిపాజిట్ కేటాయించడంలో విఫలమైనందున ఈ మేరకు చర్య తీసుకోవడమైంది. వేలం వేసే రోజు నగదు రూపంలో బిడ్డర్స్ రూ.25,000 ధరావతు డిపాజిట్ చేయవలసిందిగా అభ్యర్థించడమైంది. బిడ్డర్స్ తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ కార్డ్‌ల్ని వేలం వేసే వేదిక వద్దకు తీసుకురావాలి. వేదిక మరియు వేలం తేదీలో మార్పు ఏదైనా ఉంటే, వేలం కేంద్రం వద్ద ప్రదర్శించబడతాయి. ఈ క్రింది వెబ్ లింక్ https://www.bajajfinserv.in/gold-loan-terms-and-condition-new-1.pdf?clgProductId=1614300951ని సందర్శించడం ద్వారా ఈ వేలం ప్రకటనకు సంబంధించిన పూర్తి నియమాలు మరియు షరతుల్ని ("టీఅండ్‌సీలు") దయ చేసి చదవండి. మీ బిడ్ సమర్పణ పేర్కొనబడిన నియమాలు మరియు షరతుల్ని ఆమోదించినట్లుగా భావించబడుతుంది. పబ్లిక్ వేలం (ఆక్షన్) సేల్ లేనప్పుడు/ఫెయిల్ అయినప్పుడు/రద్దయినప్పుడు, BFL, బారోయర్ (ర్ల) (అప్పు తీసుకునే వారి) సూచన మేరకు, తాకట్టు పెట్టిన (ప్లెడ్జ్) నగలను ప్రయివేటు సేల్ ద్వారా విక్రయించే హక్కుని కూడా కలిగి ఉండగలదు.

అద్దంకి (15-09-22): PX19GOL2703377, 2805530; ఆదోని (15-09-22): P4J4GOL2914908; అమలాపురం (15-09-22): P5T2GOL2847828, 2847883, 2857627, 2866538, 2874723, 2874810, 2894264, 2895905, 2918621, 2923224; అనకపల్లి (15-09-22): P570GOL2711031, 2755303, 2837110, 2882897; అనంతపూర్ (15-09-22): P567GOL2882260; చీరాల (16-09-22): P6R9GOL2703118, 2736027, 2736309, 2810246, 2810948, 2882586, 2894623; చిత్తూర్ (16-09-22): P572GOL2754543, 2818552; ద్వారకానగర్ జిఎల్ (24-09-22): PI52GOL2883133, 2887936, 2888027, 2888109, 2888300, 2888307, 2888398, 2888440, 2919089, 2919111; ఏలూరు (16-09-22): P566GOL2715903, 2725249, 2770282, 2809153, 2809915, 2859379, 2859417; గిద్దలూరు (16-09-22): PU35GOL2760750, 2809774, 2813336; గుడివాడ (16-09-22): P563GOL2852335; గూడూర్ (16-09-22): P5N7GOL2766399; గుంతకల్ (17-09-22): P6Q1GOL2901322, 2911466, 2911564, 2911647, 2911737, 2911774, 2911884; గుంటూర్ (17-09-22): P443GOL2760886, 2784587, 2807745, 2807779, 2807817, 2833450, 2878858, 2881381, 2890199, 2913836, 2913866, 2915394, 2915409, 2915447, 2915485, 2915499, 2916011; హెచ్‌బి కాలోని జిఎల్ (24-09-22): PI58GOL2909923, 2914978; హిందూపూర్ (17-09-22): P4J6GOL2796220, 2820941, 2821083, 2821160, 2838402, 2838501, 2844044, 2863824; కాకినాడ (17-09-22): P469GOL2809630, 2819242, 2844711, 2872014, 2879619, 2900195, 2906634, 2923031; కంచర పాలెం జిఎల్ (24-09-22): PI54GOL2838296, 2845768, 2845814, 2845899, 2845932, 2847972, 2855746, 2855794, 2855854, 2855901, 2855969, 2856014, 2857880, 2869227, 2891504, 2894410, 2907421, 2907444, 2909564, 2909696, 2909762, 2912167, 2915624, 2916194, 2925043, 2925452; కావలి (19-09-22): P6L6GOL2755737, 2868711; కొత్తపేట గుంటూర్ (17-09-22): P73FGOL2724311, 2857335, 2857559, 2857656, 2872582; కూర్మన్నపాలెం జిఎల్ (24-09-22): PI57GOL2834070, 2853775, 2853846, 2853910, 2896424, 2905095, 2905168, 2905230; కర్నూల్ (19-09-22): P482GOL2731095, 2749562, 2838332, 2842822, 2853136, 2863582, 2892267, 2900405, 2900765, 2900786, 2914386; మచిలీపట్నం (19-09-22): P5L7GOL2813829; మదనపల్లె (19-09-22): P6Q8GOL2687883, 2706534, 2711437, 2715468, 2735648, 2767025, 2830094, 2850069, 2858978, 2861988, 2862078, 2885794, 2889774, 2911136, 2911154 మధురవాడ జిఎల్ (24-09-22): PI93GOL2868383, 2923730; మార్కాపూర్ (20-09-22): PW03GOL2814757, 2816428, 2816557, 2816609, 2829160, 2829695; నంద్యాల్ (20-09-22): P4J5GOL2809664, 2855359, 2859216, 2868531; నెల్లూర్ (20-09-22): P468GOL2703060, 2715126, 2746307, 2775706, 2824102, 2828491, 2830748, 2842940, 2850049, 2866990, 2867102, 2885691, 2895347, 2918416, 2925251; నెల్లూరు జిఎల్ (21-09-22): P19IGOL2798104, 2816349, 2818634, 2821047, 2860259, 2871982, 2878511, 2891072, 2898247, 2919608; పాత గాజువాక జిఎల్ (24-09-22): PB47GOL2695913, 2711881, 2793283, 2804066, 2807866, 2807943, 2834098, 2834143, 2853016, 2866171, 2918020, 2918853; ఒంగోలె (21-09-22): P564GOL2818364, 2900026; పాలకొల్లు (21-09-22): P6Y1GOL2873904; పల్మనెర్ (21-09-22): PU32GOL2823021, 2839140, 2844667, 2854697, 2892417, 2914494; పెద్ద వాల్తైర్ జిఎల్ (24-09-22): PI56GOL2916797; పెందుర్తి జిఎల్ (24-09-22): PI92GOL2844654, 2863369, 2866329, 2886589; పీలేరు (22-09-22): P6U9GOL2916328 రైల్వే కోడూరు (22-09-22): PW04GOL2843459; రాజమండ్రి (22-09-22): P467GOL2699146, 2699244, 2809393, 2809469, 2858997, 2879194, 2920644, 2922720; రాజాం (22-09-22): PU36GOL2799756, 2845349, 2845750, 2905017; రాజంపేట్ (22-09-22): PT66GOL2810847, 2901438, 2901510, 2901909, 2902219, 2905593; రాయచోటి (22-09-22): P6Y3GOL2702335, 2702806, 2702990, 2765565, 2778753, 2785347, 2805518, 2823658, 2823671, 2823768, 2839075, 2855689, 2855693, 2874135, 2879778, 2879795, 2901979, 2920739; శ్రీకాళహస్తి (23-09-22): PX96GOL2721356, 2825823, 2882391, 2885492, 2891299, 2914295; సూళ్లూరుపేట (23-09-22): PT47GOL2741604, 2784220, 2790730, 2878557, 2883664, 2907000, 2914227; తాడిపత్రి (23-09-22): P6F5GOL2702316, 2735553, 2852583, 2876711, 2877457, 2878329, 2900751, 2901900, 2907369, 2907460, 2909505, 2910549, 2910568, 2911349; తణుకు (23-09-22): P6I4GOL2765591, 2766200, 2894087, 2894236, 2895475, 2902434, 2923129; తెనాలి (23-09-22): P5L0GOL2877224, 2877347, 2877382, 2877393, 2877688, 2877933, 2915251; తిరుపతి (23-09-22): P442GOL2847999, 2860354, 2867132, 2872486, 2873649, 2873726, 2873849, 2873962, 2914649, 2914679; తుని (23-09-22): P6I3GOL2730131, 2790138, 2790192, 2790332, 2790441, 2810168, 2823119, 2837153, 2876679, 2881934, 2894585, 2906950, 2914700, 2923427; విజయవాడ (23-09-22): P409GOL2766662, 2793880, 2807034, 2807854, 2808245, 2808270, 2810953, 2811055, 2827885, 2845039, 2853672, 2854671, 2863952, 2864357, 2864452, 2869316, 2873333, 2890595, 2890634, 2890917, 2890986, 2900779, 2906891, 2910815, 2911635, 2915352; విజయవాడ అడిషనల్ (23-09-22): PA76GOL2729519, 2818265, 2829002, 2899780; వైజాగ్ (24-09-22): P408GOL2829886, 2829942, 2833423, 2838394, 2839232, 2848016, 2849541, 2849566, 2849584, 2852507, 2855690, 2855741, 2855745, 2855778, 2855810, 2855881, 2857081, 2862654, 2864857, 2874081, 2879281, 2887716, 2887735, 2888169, 2891824, 2891882, 2892676, 2894477, 2895857, 2901458, 2903410, 2903434, 2906297, 2906320, 2906358, 2906379, 2907675, 2910016, 2910981, 2912193, 2912238, 2914009, 2915075, 2916191, 2918062, 2918388, 2919014, 2919016, 2922860, 2923288, 2923466; వైజాగ్ గోపాలపట్నం జిఎల్ (24-09-22): PB91GOL2706444, 2730982, 2760356, 2791001, 2791081, 2792039, 2795985, 2796053, 2834330, 2868928, 2885784, 2898122, 2924040; విజయనగరం (24-09-22): P470GOL2805494, 2809953, 2810040, 2810094, 2814751, 2818355, 2818646, 2820476, 2821350, 2830697, 2838027, 2857396, 2859242, 2863907, 2887718, 2895988, 2896015, 2909928, 2911568, 2911659, 2916254, 2919300, 2920989, 2924250

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న తిరుమల

**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో తొమ్మిది రోజులుపాటు జరగనున్న దేవదేవుని సాలకట్ల వార్షిక బ్రహ్మో త్సవాలకు ఏడుకొండలు ముస్తాబవుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా రోజుకు రెండు వాహనాలపై ఉదయం,రాత్రి శ్రీమల యప్పస్వామి ఊరేగనున్నారు. ఇందుకోసం భక్తులు ప్రశాంతంగా మాఢవీధుల్లో కూర్చుని వాహనసేవలు వీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటుచేస్తున్నారు. వెంకన్న ఆలయంతోబాటు పరిసరాల్లోని ఆలయాలు, ఉప ఆలయాలను అందంగా రంగులు వేసే పనులు మొదలయ్యాయి. ఇప్పటికే గత నెలరోజులుగా పవిత్రమైన శ్రీవారి పుష్కరిణిని శుద్ధిచేసి కొత్తనీటిని నింపి భక్తులను అనుమతించడం కోసం పనులు జరుగుతున్నాయి. పుష్కరిణిలోని పైపులైన్లు మార్పు, చిన్నచిన్న ఇంజనీరింగ్ పనులు ముగింపుదశకు చేరుకున్నాయి. మరో రెండురోజుల్లో పుష్కరిణిలోనికి కొత్తనీటిని నింపి భక్తులను అనుమతించనున్నారు. ఇంకా ఆలయ మాఢవీధులు అందంగా తీర్చిదిద్ద డంతోబాటు గ్యాలరీలు విశాలంగా ఉండేలా చూస్తున్నారు. భక్తుల మధ్య తోపులాట లేకుండా ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆలయానికి ఎదురుగా భక్తుల కోసం గ్యాలరీలు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. గత రెండేళ్ల తరువాత ఈ ఏడాది రానున్న సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు తొమ్మిదిరోజులు తిరుమలేశుని బ్రహ్మోత్సవాల వాహనసేవలను ఆలయ మాఢవీధుల్లో భక్తుల నడుమ ఊరేగించనున్నారు. అంతేగాక తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కూడా రావడంతో తిరుమలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశంవుంది. వీటన్నిటినీ ముందుగానే దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు, భద్రత విభాగం, పోలీసులు మరింత పటిష్ట ఏర్పాట్లుచేస్తున్నారు. భక్తులకు సౌకర్యవంతంగా సదుపాయల కల్పన పై చర్యలు తీసుకుంటున్నారు. జరగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో 27వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేష వాహనం, అక్టోబర్ 1న గరుడసేవ, 2న స్వర్ణ రథం, 3వతేదీ రథోత్సవం, 5న చక్రస్నానం ముఖ్యఘట్టాలు జరుగు తాయి. ఆయా రోజుల్లో లక్షమందికిపైగా భక్తులు అదనంగా చేరుకునే అవకాశం వుంది. గరుడసేవరోజు 2.50లక్షల మంది వరకు భక్తులు తిరుమలకు రావడం పరిపాటి. రెండేళ్లతరువాత భక్తుల మధ్య జరిగే బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రణాళికతో నిర్వహించేలా టిటిడి యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుంటోంది.

## సంస్థ మనుగడకు మెరుగైన సేవలందించాలి

### ఎపిఎస్ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు



శ్రీకాళహస్తి డిపో ఆవరణలో కార్మికులతో మాట్లాడుతున్న ఆర్టీసి ఎండి ద్వారాకా తిరుమలరావు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ఏపిఎస్ఆర్టీసి సంస్థ మనుగడ కాపాడుకోవా లంటే ప్రయాణీకులకు మెరుగైన సేవలం దించాలని ఏపిఎస్ఆర్టీసి ఎండి, ఐపిఎస్ అధికారి ద్వారాకా తిరుమలరావు అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి ఆర్టీసి డిపోకు విచ్చేసిన ఆయనకు డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆర్టీసి డిపో ఆవరణను పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్యారేజీకి వెళ్ళేసమయంలో పలువురు విద్యార్థి నులు ఆయనకు తమ సమస్యను వివరించారు. బస్సుపాసులు ఇప్పించినట్ల యితే తమకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. తాను అనేకసార్లు తిరుపతికి వచ్చినా శ్రీకాళహస్తి ఆర్టీసి డిపోకు రాలేకపోయానని వివరిం చారు. పూర్వంలా యాజమాన్యం, కార్మికులు వేర్వేరు కాదని, ప్రస్తుతం అందరు ఒక్కటే అన్నారు. సంస్థ ఆదాయాన్ని పెం చుకుంటూ పోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంస్థ ద్వారా ప్రయాణీకులకు, ప్రజలకుసేవలందించడం కోసం కార్గోసేవలను కూడా అందుబాటులోకి తెచ్చామని వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఏ మార్గాల్లో బస్సులు నడుస్తున్నాయో తెలుసుకున్నారు. నెల్లూరు మార్గంలో బస్సులు నడపాలని కోరారు. సంస్థ మనుగడ సాధించాలంటే ప్రయాణీ కులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయా ణీకులకు టిక్కెట్లు ఇచ్చేటపుడు వారితో మర్యాదగా నడుచు కోవాలని సిబ్బంది పనితీరుతోనే సంస్థ అభివృద్ధిలోకి వస్తుం దన్నారు. తాను భాధ్యతలు స్వీకరించి 15నెలలు కావస్తోందని, సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్నా మన్నారు. కారుణ్యనియామకాలకు సంబందించి జివోలు 2016 నుంచి 2019 వరకు ఆగిపోయాయని మళ్ళీ వీటిపై దృష్టిసారించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తిరిగి కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు కారుణ్యని యామకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు. కార్మికులు పిఎఫ్‌కు రూ.940కోట్లు, సిసిఎస్‌కు రూ.930కోట్లు నిధులు వెచ్చిస్తున్నామని ఇవి ఆర్థిక విజయాలుగా చెప్పుకోవచ్చన్నారు. ఆర్‌పిఎస్ రూ.580కోట్లు రావాల్సి ఉందని వచ్చే నెల నుంచి అమలుచేస్తూ విడతల వారీగా రిటైర్డ్ అయ్యే వారికి నగదు అందిస్తామన్నారు. వచ్చేనెల నుంచి వేతనాలు ఒకటోతేదీ లేదా రెండోతేదీన తప్పకుండా వారివారి ఖాతాల్లో జమఅవుతాయని భరోసా ఇచ్చారు. పిఆర్‌సి 2022లో కాస్త సాంకేతిక సమస్య ఉందని దీన్ని త్వరలోనే పరిష్కరించి కార్మికులకు అందిస్తామన్నారు. సిబ్బంది సంక్షేమమే తమ లక్ష్యమని ఎవ్వరు దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. సంస్థ మనుగడ కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని లేదంటే ప్రైవేటు, ఇతర సంస్థలు వస్తాయన్నారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే అది తమ హక్కుగా భావించి అడగ వచ్చన్నారు. అనంతరం ఆర్టీసిలో ఉత్తమపనితీరును కనపర్చిన సిబ్బంది ఎ.హా రనాధ్(పీలేరు), జి.ధనంజయ(పీలేరు), సి.అన్నా మలై(వాకాడు), సి.కృష్ణమ్మ (వాకాడు), కె.శ్రీనివాసులు(సత్యవేడు) తదితరులకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలును నాటారు. కార్యక్ర మంలో పలువురు ఆర్టీసి కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్

**తిరుమల,ఆగస్టు 26 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామిని పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ పురోహిత్ శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన పురోహిత్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. వెంకన్న దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలకు మంచి జరగాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ



**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ తెలిపారు. కుటుంబసమేతంగా శుక్రవారం వేకువజామున ఆలయం వద్దకు విచ్చేసిన సమీర్‌శర్మ దంపతులకు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ ఎం.రమేష్‌బాబు స్వాగతం పలికారు. తొలుత ఆలయంలోని ధ్వజస్తంభం మొక్కిన ప్రధాన కార్యదర్శి దంపతులు ఆనందనిలయం లోనికి చేరుకుని వెంకన్న అభిషేకసేవలో తరించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడిఇఓ ఏవి ధర్మారెడ్డి, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రత్యేకంగా పుష్పాలతో తయారుచేసిన అగరబత్తీలను బహూకరించారు.

## పారిశ్రామిక వేత్తలకు,కార్మికులకు మేలు చేసేలా చట్టాల రూపకల్పన

### 47వ జాతీయ కార్మిక సదస్సు ముగింపు కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సీఎం జగన్

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక వేత్తలకు, కార్మికులకు మేలు చేసేలా చట్టాలను రూపకల్పన చేస్తామని,నూతన పరిశ్రమల ఏర్పాటుకు అండగా నిలు స్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తిరుపతిలో జరుగుతున్న 47వ జాతీయ కార్మిక సదస్సు ముగింపు కార్యక్రమంలో ఏపీ సీఎం జగన్ తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నిట్ నెం.34/ATO/TO/E.E(R&B)/KVL/2022-23, తేది: 23.08.2022

పని పేరు: SPSR నెల్లూరు జిల్లా, వింజమూరు (R & B) విభాగం యందు 2022-23 సంవత్సరానికిగాను రాష్ట్ర జాతీయ రహదారుల నిర్వహణ (కోర్‌నెట్ SH) (3 నెం.లు), అంచనా విలువ: రూ.7.20 లక్షలు, టెండరు షెడ్యూళ్ల డౌన్‌లోడింగ్ తేది: 29.08.2022న సా.4.00 గం.ల నుండి 05.09.2022న మ.3.00 గం.ల వరకు. వివరములకు: www.eprocurement.gov.in ను చూడగలరు. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) డివిజను, కావలి.

DIPR.No.5691/CL/Advt/1/1/2022-23, తేది: 26.08.2022

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.26/VMC/CDB/2022-23, Dt.26-08-2022

1. Providing Temporary Illuminatic n and Generators(1 work)Est. Rs.9.57 Lakhs (3 Days)
2. Providing compound wall, RGB Lighting, bore wells, Repairs to light & sound, Storm Water Drain, quarry rubbish, Foot Paths, pipe lines, water supply, fencing, greenery, hydraulic, CC road, BT, protective equipments (29 works)Est. Rs.1331..83 Lakhs (7 Days)
3. Providing CC Road, MS gratings, RCC, BT, steps, drains, culverts, paints, ramps, GLSR, UGD DI, greenery, Iron manholes, A.C. machines (16 works)Est. Rs.756.33 Lakhs (14 days)

Download/ Receipt of tenders for S.L.No.1 -27.08.2022 to 29.09.2022
Download/ Receipt of tenders for S.L.No.2 -30.08.2022 to 06.09.2022
Download/ Receipt of tenders for S.L.No.3 -30.08.2022 to 13.09.2022

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER



భారత ప్రభుత్వము
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
బహిరంగ ప్రకటన

Roc. No. F/1929/2018 తేది: 25.08.2022

జాతీయ రహదారుల చట్టం 1956 యొక్క విభాగము 3-G (3) మరియు (4) క్రింద జారీ

ఈ దిగువ నోటిఫికేషను ద్వారా అనుబంధపరచబడి నిర్దేశించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా యందలి గ్రామాల్లో గల భూములు, ప్రజోపయోగ కార్యములకు అనగా **(ఫోర్ లేనింగ్ మొ॥)** వానికి నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్‌లను నిర్వహించుటకు అవసరమైయున్నవని కేంద్ర ప్రభుత్వము ప్రకటించుచున్నది. ఇట్టి భూములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా యందలి NH-40 పైన కర్నూలు-రాణిపేట రోడ్డు NH-40 మరియు NH-69 పైన కి.మీ. 351+460 నుండి కి.మీ. 358+260 వరకు మిస్సింగ్ లింకులను వేయుట నిమిత్తం జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) యొక్క విభాగం 3D ఉప విభాగము (1) ద్వారా ఇవ్వబడిన అధికారములను వినియోగించేందుకు జారీ చేయబడినది మరియు భారత ప్రభుత్వ రాజపత్రము యందు S.O.No.3291(E) ఎక్స్ట్రార్డనరీ నెం.3130, పార్ట్-II విభాగము-3, ఉప విభాగము (ii), తేది: 21.07.2022 యొక్క 1-5 పేజీల యందు ప్రచురింపబడినది.
తెలుపబడిన చట్టపు విభాగము 3D ఉప విభాగము 2 ప్రకారము, అనుబంధంలో తెలుపబడిన షెడ్యూలు యందు పేర్కొనబడిన భూములు భారత ప్రభుత్వపు 3D నోటిఫికేషను ప్రకారం సేకరింపబడుచున్నవని, ఇట్టి భూములు ఎటువంటి అభ్యంతరములు లేకుండా యున్నవని భారత ప్రభుత్వ అధికారిక రాజపత్రం ద్వారా ప్రకటింపబడుచున్నది.
ఈ దిగువ షెడ్యూలు యందు నిర్దిష్టపరచబడిన భూముల యందు ఆసక్తి గల వ్యక్తులు (భూముల యజమానులు మరియు ఇతరత్రా ఆసక్తి గల వ్యక్తులు) వ్యక్తిగతంగా లేదా ఏజెంటు ద్వారా లేదా న్యాయవాది ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారి, చిత్తూరు వారి ఎదుట మరియు అధీకృత అధికారి, చిత్తూరు-కర్నూలు-రాణిపేట రోడ్డు NH-40, చిత్తూరు జిల్లా వారి ఎదుట దిగువ తెలుపబడిన తేదీలు, ప్రదేశము మరియు సమయానికి హాజరయ్యి తమ క్లెయిమ్‌లను తెలుపుకొనవలెను మరియు విజ్ఞప్తి తరహా/అట్టి భూముల యందు తమకు గల ఆసక్తిని సంబంధిత రికార్డులు అనగా (1) గత 13 సం.ల EC. (2) అమక్కము/పార్టిషన్/టైటిల్ యొక్క అసలు ధృవపత్రాలు (3) పట్టాదారు పాసు బుక్కులు/టైటిల్ డీడ్‌లు (4) భవనముల ఆమోదిత ప్లానులు మరియు పన్ను మదింపు మరియు పన్ను చెల్లింపు రశీదులు (5) మ్యుటేషన్ పత్రాలు (6) భూముల మార్పిడి ప్రొసీడింగ్‌లు (7) డెవలప్‌మెంట్ ఛార్జీల చెల్లింపు రశీదులు (8) ఆమోదింపబడిన లే అవుట్ ప్లాను (9) తహశీల్దారు నుండి IB ఎక్స్‌ట్రాక్టు (10) ప్రభుత్వము నుండి పొందిన భూములు అయిన పక్షంలో అసలు DKT పట్టాలు (11) ఆధార్ కార్డు (12) బ్యాంకు ఖాతా పాస్ పుస్తకము (13) PAN కార్డు మరియు ఇతర సంబంధిత డాక్యుమెంట్లు పొందుపరచవలెను.
ఒకవేళ నిర్దేశించబడిన కాలపరిమితిలోగా ఎవరైనా దిగువ పేర్కొనబడిన కార్యాలయమునకు తమ క్లెయిమ్‌లను మరియు ధృవపత్రాలను సమర్పించని పక్షంలో, ఈ కార్యాలయం నందు లభ్యంగా గల రికార్డుల ప్రకారం నష్టపరిహారం మొత్తము నిర్ధారించబడుచున్నది.

| వ. నెం | మండలం పేరు | గ్రామం పేరు | సమావేశ తేది | సమావేశ సమయం | సమావేశ ప్రదేశము |
|---|---|---|---|---|---|
| | చిత్తూరు | మంగసముద్రం<br>తిమ్మసముద్రం | 02.09.2022 శుక్రవారం | ఉ.11.00 గంటలకు | తహశీల్దారు కార్యాలయం, చిత్తూరు (మం.) |

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా యందు సేకరింపబడుచున్న భూములు కట్టడములతో కూడినవి లేదా కట్టడములు లేనివి, NH-40 మరియు NH-69 పై కి.మీ.351.460 నుండి కి.మీ.358-260 పైన నాలుగు లేన్ల రహదారిపై మిస్సింగ్ లింకులు వేయు నిమిత్తం నిర్మాణం, నిర్వాహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ నిమిత్తం ఈ దిగువ ఇవ్వబడుచున్నవి.

| వ. నెం | జిల్లా పేరు | మండలం పేరు | గ్రామము పేరు | సర్వే నెం. మరియు సబ్ డివిజన్ | భూమి రకం | భూమి స్వభావం | ప్రదేశము హెక్టార్లలో | ప్రస్తుత భూమి యజమాని/ ఆసక్తి గల వ్యక్తి వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | చిత్తూరు | చిత్తూరు | మంగ సముద్రం | 31/3A | ప్రైవేట్ | మెట్ట | 0.0242817 | డి.పురుషోత్తం నాయుడు తండ్రి డి. మాణిక్యం నాయుడు |
| 2 | | | | 32/3C1 | ప్రైవేట్ | మెట్ట | 0.1537839 | డి.పురుషోత్తం నాయుడు తండ్రి డి. మాణిక్యం నాయుడు |
| | | | | | ఉప మొత్తము | | 0.1780656 | |
| 3 | | | తిమ్మ సముద్రం | 100/2 | ప్రభుత్వం | వాగు | 0.0283286 | ఆం.ప్ర. ప్రభుత్వం |
| 4 | | | | 102/2 | ప్రైవేట్ | I- మెట్ట | 0.0283286 | పి.వి. సాలమ్మ భర్త వేలు |
| 5 | | | | 450/40 | ప్రైవేట్ (DKT) | మెట్ట | 0. 0242817 | సుధాకర్ రెడ్డి తండ్రి జయరామ్ రెడ్డి |
| 6 | | | | 450/39 | ప్రైవేట్ (DKT) | మెట్ట | 0.0404694 | ఆం.ప్ర. ప్రభుత్వం |
| 7 | | | | 450/38 | ప్రైవేట్ ( DKT) | మెట్ట | 0.0485633 | ఆం.ప్ర. ప్రభుత్వం |
| 8 | | | | 475/18 | ప్రైవేట్ | మెట్ట | 0.0647511 | సీతమ్స్ విద్యా సంస్థలు |
| 9 | | | | 98/2 | ప్రైవేట్ | మెట్ట | 0.0526103 | 1. కె. అశోక్ కుమార్ తండ్రి ఎం. కృష్ణస్వామి<br>2. జి. బాలాజీ చౌదరీ తండ్రి జి. పార్థసారథి నాయుడు<br>3. సరస్వతి భర్త మణి<br>4. కేశవన్ తండ్రి దొరస్వామి మొదలి<br>5. దశరథన్ తండ్రి దొరస్వామి మొదలి<br>6. కె. వరదరాజులు తండ్రి కృష్ణస్వామి<br>7. భువనేశ్వరి భర్త ప్రకాష్<br>8. శరవనన్ తండ్రి కె. పొన్నుస్వామి<br>9. శశి కుమార్ తండ్రి కె. పొన్నుస్వామి<br>10. కేశవన్ తండ్రి కృష్ణస్వామి<br>11. కె. ఈశ్వరన్ తండ్రి కృష్ణస్వామి |
| 10 | | | | 99/2 | ప్రైవేట్ | I- మెట్ట | 0.0202347 | 1. కె. అశోక్ కుమార్ తండ్రి ఎం. కృష్ణస్వామి<br>2. పి.వి. సాలమ్మ భర్త వేలు |
| | | | | | ఉప మొత్తం | | 0.307568 | |
| | | | | | పూర్తి మొత్తం | | 0.4856333 | |

CALA & Rev. Divl. Officer, NH-40, CHITTOOR.

వార్త

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

-రామకృష్ణ పరమహంస

# 'ధరణి' తిప్పలు తప్పించరా?

భూముల రికార్డు పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి భరోసా కల్పించడాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూచట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా తెలంగాణవ్యాప్తంగా ఎంతోమంది భూయజమానులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసంలో కొట్టుకమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు వేలాది రూపాయలు లంచాలు వసూలు చేసుకుంటున్నారు. వాస్తవంగా రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పూర్తిపారదర్శకంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారుతున్నది. దీని విషయంలో ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు అందాయి. ప్రజాప్రతినిధుల దగ్గరకు కూడా ఎందరో రైతులు తమగోడును వెల్లబోసుకున్నారు. ప్రజాప్రతినిధులు నిస్సహాయస్థితిలో ఉన్నారు. అయితే ఈ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి తీసుకోవాల్సిన చర్యల గూర్చి సూచనలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం కమిటీని నియమించింది. జూన్ 14వ తేదీన మెదక్‌జిల్లా ములుగు గ్రామంలో రాష్ట్ర ఆర్థికమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశం అయ్యారు. సమస్యలపై సమగ్రంగా చర్చించి దరఖాస్తు తీసుకున్నారు. మొత్తం గ్రామం నుండి ఆ ఒక్క రోజులో 270వరకు దరఖాస్తులు వచ్చాయి. వాటిని సమగ్రంగా పరిశీలించి ఉన్నతస్థాయిలో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆతర్వాత కొన్ని సమస్యలు మాత్రమే పరిష్కరించినట్లు గ్రామస్తులు చెప్తున్నారు. సంస్కరణలు, చట్టాలు ఎన్ని తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలు సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణకు సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలుచేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలున్నాయా? అయితే వాటిని ఎవరు, ఎలా పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించాలి. కానీ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆదినుంచి భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో సవరణలకు శ్రీకారం చుట్టారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయేతప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ధరణిపోర్టల్ చట్టం రికార్డుపరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాస్తవంగా భూముల విషయంలో నిజాంకాలం నుండి పటిష్టమైన చట్టాలు లేవనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల రికార్డుల నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డు చట్టం, 1346 ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరోచట్టాన్ని తెచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూమి హక్కులు, పట్టాదారు పాసుపుస్త కాలు చేశారు. ఇన్ని చేసినా ఖచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు ఆక్రమణలకు గురైనా ఏమీచేయలేని నిస్సహాయకస్థితి. శాసనసభలో కూడా ఎన్నోసార్లు ఈ విషయం చర్చకువచ్చింది. అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచనాధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూపోతున్నారే తప్పకానీ ఇప్పటికీ ఏకేటగిరిలో ఎంత భూమిఉంది? ప్రభుత్వ భూమి ఎంత? అటవీ భూములు ఎన్ని? అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? తదితర స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనే చెప్పొచ్చు. పోడు భూముల సమస్య రావణ కాష్టంలాగా రగులుతూనే ఉన్నది. ఘర్షణలు జరుగుతున్నాయి. ఆందోళనలకు దిగుతున్నారు. కానీ అతీగతీ లేకుండాపోతున్నది. మొత్తానికి అస్తవ్యస్తంగా ఉన్న భూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త రెవెన్యూ చట్టం ఆహ్వానించదగిందే. భూరికార్డు నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలో జాప్యాన్ని నివారించడం, భూ పరిపాలనలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చిన మాట వాస్తవమే కావచ్చు. ఏకగవాక్ష విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ పట్టాల జారీ అన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలు, చట్టంలో రూపొందించారు. ఇవి తప్పులు లేకుండా పొరపాట్లు జరగకుండా అమలైతే రైతులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. చిన్న పొరపాటుకు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడం కూడా దళారులకు కల్పతరువుగా మారింది. ఇప్పటికైనా పాలకులు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెప్పించుకోగలిగితే నిజాలు తెలుస్తాయి.

కోరకుండానే పరులను కష్టాల్లో ఆదుకోవడం ఉత్తముల స్వభావం.



సిసి కోల్టన్

డబ్బుతో ఏమైనా చేయగలం అనుకునేవాళ్లు డబ్బుకోసం ఏమైనా చేస్తారు.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## అవినీతికి కళ్లెం వేయాలి

సార్వత్రిక ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు తెలిపే చిర,చర ఆస్తుల వివరాలకు, వాస్తవ వివరాలకు అసలు పొంతన ఉండటంలేదు. రెండు, మూడు సార్లు ఎమ్మెల్యే ఎంపిగా గెలిచిన నాయకులు వేలకోట్ల ఆస్తులు వ్యాపారాలు ఉన్న నామపత్రాల్లో మాత్రం కేవలం లక్షల్లో మాత్రమే ఆస్తులు ఉన్నాయి అని చూపిస్తున్నారు. అధికారులువీటినిగుడ్డిగా నమోదు చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలను మోసం చేయడమే. ఎన్నికల నామినేషన్ సమయంలో వెల్లడించని ఆస్తులను ఆదాయ పన్ను అధికారుల ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాతే అభ్యర్థిత్వం ఖరారు చేయాలి. ప్రతీఅభ్యర్థి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ఆస్తులవివరాలు పరిశీలించాలి. గెలిచిన ప్రతీ నాయకుని ఆస్తులు వివరాలు నమోదు చేసి పదవీ కాలం తరువాత ఎంతమేరకు ఆస్తులు పెరిగాయి అన్నది కూడా ప్రభుత్వ పరిశీలనలోఉండాలి. ఎన్నికల్లో గెలిచి అవినీతి ద్వారా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న నాయకులను శాశ్వతంగా ఎన్నికలకు అనర్హులుగా ప్రకటించాలి.

-సాలీనా రామారావు, హైదరాబాద్

## ధూమపానానికి దూరంగా ఉండాలి

భూమిలో పండే పొగాకుభూమిని కలుషితం చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. మనదేశంలో ఊపిరితిత్తుల కేన్సర్‌కి ప్రధాన కారణం పొగాకు ఉత్పత్తులవినియోగమేనని వైద్య ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. 90శాతం ఊపిరితిత్తుల కేన్సర్‌కు కారణం సిగరేట్ తాగడమే. ఇటీవల ఎక్కడ చూసినా పొగతాగరాదు అనే నోటీసు బోర్డు కన్పిస్తుంది. సినిమా హాళ్లల్లో కూడా ఇదేరకపు బోర్డులు కన్పిస్తున్నాయి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడకూడదు. ఇవి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి. అమలు మాత్రం ఎక్కడా జరగడం లేదు. కరోనా వైరస్ ప్రధానంగా ఊపిరితిత్తులపైనే తన ప్రతాపాన్ని చూపిస్తుంది.

-యం.రాంప్రదీప్, తిరువూరు

## నేతలు ఆదర్శంగా ఉండాలి

ఇటీవలి కాలంలో ప్రజాజీవనంలో ఉన్న కొంత మంది నేతల వ్యవహారశైలి చాలాఎబ్బెట్టుగా ఉంటోంది. నాకు కోడిపందాలు అలవాటు, నాకు క్యాసినో అలవాటు, నాకు పేకాట ఇష్టం, నాకు క్రికెట్ బెట్టింగ్‌లు వ్యసనం అంటూ నర్మగర్భంగా చెబుతున్నారు. ఈ క్రీడలు, పదాలు చట్టవిరుద్ధం. మనం వీటికి దూరంగా ఉండాలి అన్న స్పృహ కూడా లేకుండాపోవడం విచారకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నాగరికత లేని నగర జీవితాలు

చరిత్రలో నాగరికత మారుపేరు భారతదేశం అని చరిత్రకారులు చెప్పేవారు. ఇందుకుఉదాహరణహారప్ప, మజుందారోలో దొరికిన కట్టడాలు, భారతదేశం మంచి నాగరికత కూడుకున్నది. కానీ నేడునగరాల్లో నివసిస్తున్న వారుకేవలం ఆదాయమే పరమావధిగా ఆలోచించడంజరుగుతుంది. విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి కుటుంబ బంధం మరిచి నగర ప్రజలు తమ ఉనికిని మరచి ప్రవర్తించడం చూస్తే దేశం ఎటువైపు పోతుందో తెలియని పరిస్థితి. పిల్లలు ఇంగ్లీష్‌లో మాట్లాడితే గొప్ప, మాతృభాషలోమాట్లాడితే నామోషీగా ప్రవరిస్తున్నారు. డబ్బు, హోదాను చూసిమాత్రమే స్నేహ, బంధుసంబంధాలు పెరుగుతున్నాయి. మానవ సంబంధాలను ప్రాధాన్యత ఇవ్వడం మరచిపోతున్నారు. కార్పొరేట్ స్కూల్, కాలేజ్‌లలో చదివిన పిల్లలు నాగరికులుఅని భ్రమించే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. ప్రభుత్వాలు ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థ కోసం ప్రయత్నించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

ఇటీవలి కాలంలో రాజకీయనేతలు అయిన దానికి కాని దానికి కులాల ప్రస్తావన తీసుకువస్తున్నారు. ఈ కులాల కుంపట్లు ఎంతవరకు వచ్చాయంటే సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాలు సృష్టించి పరస్పర కుల దూషణలతో సందేశాలను పంపడం, ఇందుకు కొంతమంది సినిమాహీరోల అభిమానులుగా నటిస్తూ కులభావజాలంతో రెచ్చగొట్టే సందేశాలు పంపించడం ఓ వికృత క్రీడగా మార్చారు. ఈ కులజాడ్యాన్ని రాజకీయ పార్టీలకు ఆపాదించి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. వారిని కొన్ని రాజకీయ పార్టీలు కాంట్రాక్టు పద్ధతిపై నియమించుకుని సేవలు పొందుతున్నాయి. ఈ పరంపరలో నేతలు అభివృద్ధి అంశాన్ని అటకెక్కించి కులాల అంశాన్ని ఎగదోస్తున్నారు. ఇలాంటి పోకడలు సమాజానికి చాలా హానికరం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతీ నెలా చిటీ డబ్బులు తీసుకుని చిటీ పూర్తి అయిన తర్వాత కూడా చిటీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారునరకయాతనపడుతూ ఆయాచిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రగతి ఫలాలు దక్కేదెవరికి?

మన పాలకులకు అనాదిగా సంపన్నుల పట్ల గల మమకారానికి నిలువెత్తు నిదర్శనం. అదే సమయంలో సామాన్యుల పట్ల వారికి గల చిత్తశుద్ధికి కొలబద్ధ. దేశ పారిశ్రామిక ప్రగతికి పునాదులు అయిన ప్రభుత్వరంగ సంస్థలు నిస్సంకోచంగా ఏ కొందరిపాలో గావించడం సంపద కేంద్రీకృతం కావడం కాదా? పాలకుండ లాంటి వాటిని పరులపాలు గావించడం కాదా? జనవాళి ఎప్పటికప్పుడు పాలకులపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయడం కాదా? ఇది అత్యంత బాధతారాహిత్యంగా మిగలదా? జవాబుదారీతనం లోపించడం తెలుపదా? అంతపెద్ద ప్రభుత్వం, భారీ యంత్రాంగం వగైరాలు సమిష్టిగా చేయలేని దాన్ని కొందరు వ్యక్తులు చేయగల రనుకోవడం స్వీయ అసమర్థతను ప్రదర్శించటం కాదా? సంపద సృష్టి సమస్త వనరుల సద్వినియోగం, సమిష్టి కృషి వల్లనేసాధ్యం. వనరులన్నీ అందరికీ చెందినవి. వాటి వినియోగ ఫలాలుఅందరికీ దక్కాలి.

**బి. లలితానంద ప్రసాద్**

ఆజాదీకా అమృతోత్సవం సంబరాలు ఘనంగా జరిగాయి. ఇవి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ఈప్రత్యేక సందర్భంగా పుంఖానుపుంఖాలుగా వ్యాసాలు, వ్యాఖ్యలు, విశ్లేషణలు వచ్చాయి. అన్నింటా గత వైభవం ప్రస్తావన ఉన్నంతగా వాస్తవ ప్రస్తావనలు లేకుండటం గమనార్హం. అన్నింటికీ మించి రాజకీయ ప్రస్తావనలు ఉన్నట్లుగా ఆర్థిక అంశాలు లేకపోవడం విచారకరం. నిజానికి ఆర్థిక స్వతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదని మహాత్ముడి లాంటి వారుచెప్పింది అక్షరాలా నిజం. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటే మనం మరీ మురిసిపోవలసిందంతగా ఏమీ లేదు. గత శతాబ్దం చివరి వరకూ ఎదుర్కొన్న విదేశీ మారక నిల్వల సమస్యలు, లండన్లో బంగారం తాకట్టుపెట్టి విడిపించడం, ఆహారపదార్థాలపై అరవయ్యో దశకంలో అమెరికాపై ఆధారపడటం లాంటివి నుండి కోవిడ్-19 సంక్షోభం, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా సరఫరా గొలుసుల అడ్డంకులధిగమించే ప్రయత్నం లాంటివి సామాన్యమైనవి ఏమీ కావు. అదే సమయంలో ప్రస్తుతం మనదేశం అంతర్జాతీయ ప్రామాణిక సూచికల్లో అట్టడుగున తలసరి ఆదాయంలో 130గా జీవన ప్రమాణంలో 133గా, పిల్లలు పాఠశాలలో గడిపే సంవత్సరాల్లో 137గా ఉండటం మనదేశం వాస్తవస్థాయికి, స్థితికి అద్దం పడుతుంది. ఇతరేతర సూచికల్లోనూ అట్టడుగునుండడం శోచనీయం. స్వాతంత్ర్యానంతరం నుండి ఏడున్నర దశాబ్దాలలో గణనీయంగా వివిధ రంగాల్లో ప్రగతి సాధించినట్లుగా ఆయా గణాంకా వివరాలు నిరూపిస్తున్నవి. ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలి. అయితే ఈ సాధించిన ప్రగతి ఫలాలు ఎవరి చేతుల్లో చేరాయి? అవి ఎవరికీ ఎంతవరకు అందాయి? అని ఆత్మపరిశీలన చేసుకుంటే ఈ సమస్తం ఏ కొందరికో అత్యధికంగా దక్కాయి. సాధించిన ప్రగతి ఫలాలన్నీ ఎంతగా కేంద్రీకృతమయ్యాయో తెలుపుతాయి. 1961లో మనదేశంలో ఒక శాతం సంపన్నుల వద్ద 11.9 శాతం దేశ సంపద పోగుపడగా 2020 నాటికల్లా అది 42.5 శాతానికి పెరిగిపోయింది. నైట్‌ఫ్రాస్ట్ వెల్త్ రిపోర్టుప్రకారం 2021లో మనదేశం ప్రపంచ బిలియనీర్లలో చైనా, అమెరికాల తర్వాత మూడోస్థానంలో ఉంది. ఈ కరోనా కాలంలోనే ఈ కుబేరులు 145 మంది సంపద 11 శాతం పెరిగింది. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యధికం. ఆక్స్ఫామ్ 2022 రిపోర్టు ప్రకారం మన బిలియనీర్ల సంపద కోవిడ్-19 కాలంలో రెట్టింపయింది. వీరిలో తొలిపదిమంది సంపద దేశంలో పిల్లలందరికీ ఇరవైఐదు సంవత్సరాల పాటు పాఠశాల, ఉన్నత విద్య అవసరాలను తీర్చగలదు. ఇవేకాక బ్రిటిష్ కాలం నాటికీ ఇప్పటికీ సంపద పెరుగుదల అసమానతలు ఎంతగా ఉన్నాయో 1922-2014కు సంబంధించి ఫ్రెంచ్ ఆర్థికవేత్తలు థామస్ పికేటి, లూకాస్ ఛాన్సు, 2017లో సంయుక్తంగా ప్రచురించిన పరిశోధన పత్రంలో వెల్లడించారు. నానాటికీ తీసికట్టు నాగంబొట్లుఅన్నట్లు ఇప్పుడు పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. ఆక్స్‌ఫామ్ ఇండియా 2022 ప్రకారం దేశంలో మహాసంపన్న 98మంది కుబేరుల ఆస్తుల విలువ 65వేలఏడు వందల కోట్ల డాలర్లు. ఇది దేశ జనాభాలో 40 శాతం అంటే 55 కోట్లమంది ప్రజల సమస్త ఆస్తుల విలువతో సమానం. 2021లో భారతీయ బిలియనీర్లసంఖ్య 39శాతం పెరిగింది. కరోనా మహమ్మారి ప్రారంభదశలోనే మనదేశంలో 80శాతం కుటుంబాల ఆదాయం తగ్గిపోయింది. పది శాతం శ్రీమంతుల చేతుల్లో 54 శాతం సంపద ఉండేది. అది ఇప్పుడు 80 శాతానికి పెరిగింది. అట్టడుగు నుండి పైవారి మధ్య అంతరం అంతకంతకు మరింత పెరిగింది. పేదలు, నిరుపేదలు, దిగువ, ఎగువ మధ్యతరగతి అందరి ఉమ్మడి సంపద ప్రస్తుతం 14శాతం మాత్రమే. పొట్టకూటి కోసం రెక్కలు అమ్ముకుంటున్న వారిసంఖ్య 90కోట్లు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో పనిచేయువారు రెండు కోట్లు మాత్రమే. రైతులు, గ్రామీణ కార్మికులు నానాటికీ వ్యవసాయరంగాన్ని వదిలి పట్టణాల దారిపడుతున్నారు. మన పాలకులకు సంపన్నుల పట్ల అపారమైన ప్రేమ, అంతులేని అనురాగం, ఎడతెగని ఆత్మీయ అనుబంధం. దాన్నిఎప్పుడూ దాచుకోరు. ఇందుకు దాఖలాలనేకం. మచ్చుకి ఇక్కడి పన్నులను పరిశీలిస్తే మనదేశంలో వ్యక్తిగత ఆదాయంపై 30 శాతం పన్ను కాగా ఇతర సంపన్న దేశాలలో ఇది 45 నుండి 64 శాతం వరకు ఉంది. కార్పొరేట్ ఆదాయంపై మనం వసూలు చేసేది 22 శాతం. కాగా సంపన్నదేశాల్లో 19 నుండి 30 శాతం మేరకు. వారసత్వ ఆస్తులపై పన్ను మన దేశంలో అసలే లేదు. సంపన్న దేశాల్లో 15 శాతం నుంచి 55 శాతం మేరకు విధిస్తున్నారు. ఇదంతా మన జీడీపిలో ప్రతిబింబిస్తోంది. పన్నుల రూపంలోని మన స్థూల దేశీయోత్పత్తిలో వాటా 17.87 శాతం కాగా సంపన్నదేశాల్లో వారి జిడిపిలో ఇదే 24 నుండి 47 శాతం మేరకు ఉంది. ఈ వివరాలు మన పాలకులకు అనాదిగా సంపన్నుల పట్ల గల మమకారానికి నిలువెత్తు నిదర్శనం. అదే సమయంలో సామాన్యుల పట్ల వారికి గల చిత్తశుద్ధికి కొలబద్ధ. దేశ పారిశ్రామిక ప్రగతికి పునాదులు అయిన ప్రభుత్వరంగ సంస్థలు నిస్సంకోచంగా ఏ కొందరిపాలో గావించడం సంపద కేంద్రీకృతం కావడం కాదా? పాలకుండ లాంటి వాటిని పరులపాలు గావించడం కాదా? జనవాళి ఎప్పటికప్పుడు పాలకులపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయడం కాదా? ఇది అత్యంత బాధతారాహిత్యంగా మిగలదా? జవాబుదారీతనం లోపించడం తెలుపదా? అంతపెద్ద ప్రభుత్వం, భారీ యంత్రాంగం వగైరాలు సమిష్టిగా చేయలేని దాన్ని కొందరు వ్యక్తులు చేయగలరనుకోవడం స్వీయ అసమర్థతను ప్రదర్శించటం కాదా? సంపద సృష్టి సమస్త వనరుల సద్వినియోగం, సమిష్టి కృషి వల్లనేసాధ్యం. వనరులన్నీ అందరికీ చెందినవి. వాటి వినియోగ ఫలాలుఅందరికీ దక్కాలి. సమంగా పూర్తిగాకాకున్నా వీలైనంతగా అసమానతలు తొలగించేటట్లుగా ఉండాలి. మన రాజ్యాంగం ఇదే హామీ ఇస్తోంది. అధికరణ 39 సి ద్వారా సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా. అలాగే వ్యక్తుల మధ్య ఆదాయ అసమానతలు తగ్గించాలని అధికరణ 38-2 చెబుతోంది. కానీ ఇంతకాలం జరిగింది. ఇంకా జరుగుతోంది, ఇకముందు జరగబోయేది అందుకు పూర్తిగా భిన్నం. సేద్యం సంపద జీవనాధారం. దానికి వేదన మిగిల్చరాదు. పైన పేర్కొన్న ఆయా గణాంక వివరాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నవి. వీటిలో మార్పురాకుంటే, తేకుంటే ఇలాంటివి, ఇంకా ఎలాంటి ఉత్సవాలయినా నిరర్థకం. అవి పరవంచనతోపాటు ఆత్మవంచన కూడా అవుతుంది. మనది లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య రాజ్యాంగం. సౌభ్రాతృత్వం, చట్టబద్ధపాలన, అస్పృశ్యతా నివారణ, సకల పౌరులకు సమాన అవకాశాలు, దేశసిరిసంపదల్లో ప్రతిఒక్కరికి భాగస్వామ్యం లాంటివి దీనిలో సమున్నత లక్ష్యాలు. ఇవి ఎంతవరకు నెరవేరుతున్నాయో? ఏదిశగా పయనిస్తున్నాయో పై వివరాల్లో ప్రస్ఫుటమవుతుంది. కనీసం ఈ స్వాతంత్ర్య వజ్రోత్సవ సందర్భంగా వాటిని ప్రాతిపదికగా తీసుకుని సమస్త అపసవ్య, అధ్వాన్న స్థితిగతులను సరిదిద్దుకుని ప్రగతి ఫలాలు అందరికీ దక్కునట్లు, రాజ్యాంగ ఆకాంక్షలు నెరవేరేలా రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేసిన, దాన్ని అన్ని విధాలా కాపాడాల్సిన బాధ్యులంతా నిరంతరం నిజాయితీగా తగు చర్యలు, సత్వరం చేపట్టాలని ప్రజలంతా ఆశతో ఎప్పటిలా నిరీక్షిస్తున్నారు. ●

# మహిళా సాధికారతకు కృషి చేయాలి

**కామిడి సతీష్‌రెడ్డి**

మహిళలకు ఓటు హక్కు ఇచ్చే ప్రకటనపై యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 1920వ సంవత్సరంలో రాజ్యాంగంలోని 19వ సవరణ ద్వారా తీర్మానం చేసింది. సంవత్సరంలో అప్పటి అమెరికా విదేశాంగ కార్యదర్శి అయిన బైన్బ్రిడ్జ్ కోల్బీ అమెరికా మహిళలకు రాజ్యాంగపరమైన ఓటుహక్కును ఇచ్చే ప్రకటనలపై సంతకం చేసిన రోజు జ్ఞాపకార్థంగా ఆగస్టు 26తేదీని మహిళా సమానత్వం దినోత్సవంగా తీసుకున్నారు. ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా సమ్మె చేశారు. 1971లో సమానత్వం కోసం పోరాటాలు చేశారు. 1973లో మహిళల సమాన హక్కులు, సమస్యలపై పోరాటాలు కొనసాగుతున్న సందర్భంలో న్యూయార్క్‌కు చెందిన కాంగ్రెస్ మహిళ బెల్లా అబ్జుగ్ ఆగస్టు 26 మహిళ సమానత్వ దినం జరుపుకొనుటకు తీర్మానం ప్రవేశపెట్టగా అప్పటిఅమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ప్రకటన విడుదల చేశాడు. అలా 1973లో అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపిన తర్వాత మొట్టమొదటిసారిగా సమానత్వ దినాన్ని జరుపుకున్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మద్రాస్ రాష్ట్రం మహిళలకు ఎన్నికల్లో ఓటుహక్కును మంజూరు చేసింది. స్వాతంత్ర్యానంతరం మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 326లో ప్రస్తావించబడిన విధంగా 1950లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు ఓటు హక్కు కల్పించబడింది. ప్రపంచంలో జరిగిన కొన్ని సర్వేల ఆధారంగా రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత తక్కువగానే ఉంది. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం విషయంలో భారతదేశం ప్రపంచంలో 20వస్థానంలో ఉంది. మహిళా అధ్యక్షులుగా ఎన్నుకొన్న దేశాలను గమనిస్తే గ్రేట్‌బిటన్, జర్మనీ, ఇజ్రాయిల్, భారత్, డెన్మార్క్ వంటి మరికొన్ని దేశాలు మహిళా అధ్యక్షులను ఎన్నుకున్నాయి. కానీ అమెరికా ఇప్పటివరకు మహిళలను అధ్యక్షులుగా ఎన్నుకోలేదు. మహిళల హక్కుల సాధన కోసం రోసా పార్క్స్, ఎలియనోర్ రూజ్వెల్ట్, మేరీక్యూరీ, జేన్‌గుడాల్ ఇలాంటి మహిళలు సమాజంలో పురుషులు, మహిళలు సమానమని పోరాటం చేశారు. మహిళల ఓటు హక్కు కోసం కాకుండా, విద్య, ఉపాధి అవకాశాల కోసం, రాజకీయాల్లో నిర్వహించడం కోసం పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే మహిళలు కోరుకుంటున్న సమస్యలు, అణచివేత, హింసకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందనిఅన్నారు. ఎందుకోసం ఆగస్టు 26 మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్లు, వర్క్‌షాపులు, సదస్సులు నిర్వహిస్తారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలను గుర్తించడం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం, బాలికా దినోత్సవం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశిష్టసేవలు అందించిన మార్గరెట్ థాచర్,




మాక్సినే్‌కింగ్, మలాల యూసఫ్‌జాయ్ లాంటి నేతలు చరిత్రను, ఝాన్సీలక్ష్మీబాయి లాంటి వీర వనితలు, సావిత్రిబాయి పూలే వంటి సంఘసంస్కర్తలు, పి.టి ఉష లాంటి క్రీడాకారులు, ఇందిరాగాంధీ లాంటి రాజకీయ నేతల చరిత్ర గురించి నేటితరం మహిళలకు ఆయా వేదికల ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాలతోపాటు మహిళలకు అన్నిరంగాల్లో అవకాశం కల్పిస్తే దేశం పురోగమిస్తుంది అని చెప్పవచ్చును. వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి. చట్టసభల్లో మహిళలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచన ప్రతిపాదనపై అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లును 2014లోనే రాజ్యసభ ఆమోదం తెలిపినా, ఆ వెంటనే 15వ లోక్‌సభ రద్దుకావడంతో బిల్లు ఆమోదం పొందలేదు. దేశ జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేదకాలం నుండి ఇక మహిళలను సమానంగా చూసే సంస్కృతి మన దేశానిది. అలాంటిది స్వతంత్రం వచ్చి 74 సంవత్సరాలు గడిచినా మహిళలు ఇంకా వెనుకబడే ఉన్నారు. సమాజంలో కుమార్తె కన్నా, కుమారునికి ప్రాధాన్యం ఇచ్చే పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఉంది. శిశుహత్యలు, భ్రూణహత్యలు, అత్యాచారాలు, వరకట్న వేధింపులు లాంటి దురాచారాలు రూపుమాపినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని చెప్పవచ్చు. అలాగే ఈ మధ్య హిందూ కుటుంబం ఆస్తిలో కొడుకులతోపాటు, కూతళ్లకు సమాన హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. హిందూ వారసత్వ సవరణ చట్టం 2005కు ముందు తండ్రి మరణించిన కూడా కూతురికి ఆ హక్కులు దక్కుతాయని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో విద్యకోసం పోరాటం చేసిన గొప్పవ్యక్తి నోబెల్ బహుమతి గ్రహీత న్యాయవాది, మలాల యూసఫ్‌జాయ్ మాటల్లో ప్రపంచం మొత్తం నిశ్శబ్దంగా ఉన్నప్పుడు ఒక స్వరంకూడా శక్తివంతమవుతుందని అన్నారు. అందుకే సమాజం నుండి స్త్రీ, పురుషుల వివక్షత లేకుండా చూసినప్పుడే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని ఆ దిశగా ప్రభుత్వాలు వారికి అవకాశాలు ఇవ్వాలని పలువురు శాస్త్రవేత్తలు, తత్వవేత్తలు వివిధ సందర్భాల్లో అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మహిళలను చైతన్యవంతం చేయడానికి ఈ మధ్య తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో అధికారంలో ఉన్న మహిళల స్థానంలో భర్తల పెత్తనం, వారి బంధుగనం కూడా ప్రత్యక్షంగా సమావేశాల్లో పాల్గొనకూడదని పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీచేయడం హర్షించదగ్గ విషయం అని చెప్పవచ్చు. అయితే నేను ఏరంగంలో తీసిపోనని విధంగా అవకాశాలు కల్పించాలి. వారిని అన్ని రంగాల్లో భాగస్వాములను చేసినప్పుడే మహిళా సమానత్వం దినోత్సవ సార్థకత అవుతుంది. ●

# సుస్థిర అభివృద్ధిపై దృష్టిసారించాలి!

**డాక్టర్ యం. సురేష్‌బాబు**

ఐక్యరాజ్యసమితికి చెందిన ఆర్థికసామాజిక మండలి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి రాజకీయ వేదిక ప్రతి సంవత్సరం జులై నెలలో ఎనిమిది రోజులపాటు సమావేశమవుతుంది. ఈ సమావేశాల్లో సభ్యదేశాలు సమర్పించే స్వచ్ఛంద జాతీయసమీక్ష నివేదికలు కీలకపాత్ర పోషిస్తాయి. ప్రగతిపై సమీక్ష, 2030 అజెండా, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అమలు చేయడానికి ఈ సమీక్షా నివేదికలు ఎంతో దోహదపడతాయి. ఆయా దేశాల ఆధ్వర్యంలో సమర్పించే ఈ సమీక్షలన్నీ స్వచ్ఛందమైనవే. వివిధ దేశాలు తమ అనుభవాలను, విజయాలను, తాము ఎదుర్కొన్న సవాళ్లను, నేర్చుకున్న పాఠాలను పరస్పరం పంచుకునేందుకు ఈ సమీక్షలు రూపొందిస్తారు. ఏదైనా ఒక దేశానికి సంబంధించిన స్వచ్ఛంద జాతీయసమీక్షా నివేదిక తయారీ ప్రక్రియ వివిధ వర్గాల భాగస్వామి వేదికగా ఉపయోగపడుతుంది. భారతదేశం తన తొలి నివేదిక 2017లో సమర్పించింది. సస్టైయినబుల్ డెవలప్‌మెంట్ రిపోర్టు 2022 లేదా సస్టయినబుల్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ 2022లో భారతదేశం 121వస్థానంలో నిలిచింది. ఈ ఇండెక్స్‌లో దేశాలు 100కి స్కోర్‌తో ర్యాంక్ చేయబడ్డాయి. భారతదేశం స్కోర్ 60.03 గత సంవత్సరం భారతదేశం ర్యాంక్ 117. ఇండెక్స్ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా దేశం మొత్తం పురోగతిని కొలుస్తుంది. ఇండెక్స్‌లో ఫిన్‌లాండ్ అగ్రస్థానంలో ఉంది. దక్షిణాసియా దేశాలలో పూర్తి దిగువన భారత్ చేరింది. పొరుగు దేశం పాకిస్థాన్ మనకంటే ఒక్క ర్యాంకు ముందు ఉన్నది. ఈ ర్యాంకింగ్‌లో మొదటి ఐదు దేశాలు ఫిన్లాండ్, స్వీడన్, డెన్మార్క్, జర్మనీ, బెల్జియం. ఈ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 2030 ఎజెండాలో భాగంగా సెప్టెంబర్ 2015లో యుఎన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. ప్రపంచాన్ని మార్చడానికి 17 స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు పేదరికం వద్దు, శూన్య ఆకలి, మంచిఆరోగ్యం, శ్రేయస్సు, నాణ్యమైన విద్య, స్త్రీపురుష సమానత్వం, పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, సరసమైన, స్వచ్ఛమైన శక్తి, ఆర్థికవృద్ధి, పరిశ్రమ ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, తగ్గిన అసమానతలు, స్థిరమైన నగరాలు, సంఘాలు, బాధ్యతాయుతమైన వినియోగం, ఉత్పత్తి, వాతావరణ చర్య, నీటికింద జీవితం భూమిపై జీవితం, శాంతి, న్యాయం, బలమైన సంస్థలు, లక్ష్యాన్ని సాధించడానికి భాగస్వామ్యాలు. సుస్థిర అభివృద్ధిపై భారతదేశానికి సంబంధించిన స్వచ్ఛంద జాతీయ సమీక్షను నీతిఆయోగ్ సమర్పించింది. 2022వ సంవత్సరానికి సంబంధించిన ఈ సమీక్షను ఐక్యరాజ్యసమితికి చెందిన ఉన్నతస్థాయి జాతీయ వేదికపై నీతి ఆయోగ్ సమర్పించింది.



సుస్థిర అభివృద్ధికి సంబంధించిన 17లక్ష్యాల సాధనకు తీసుకోవలసిన తదుపరి చర్యలు, సమీక్ష కోసం ఈ సమీక్షను ఆవిష్కరించారు. 2022 జులై 10న మొదలైన ఈ సమావేశం జులై 16వరకూ జరిగింది. ఈ సమావేశంలో 47 సభ్యదేశాలు పాల్గొని తమ సమీక్షా నివేదికలను సమర్పించారు. భారతదేశం రెండవసారి 2020వ సంవత్సరంలో స్వచ్ఛంద జాతీయ సమీక్షా నివేదికను సమర్పించింది. భారత్‌తోపాటు రెండవసారి పాల్గొంటున్న బంగ్లాదేశ్, జార్జియా, కెన్యా, మొరాకో, నేపాల్, నైగర్, నైజీరియా, ఉగాండా వంటి దేశాలతో కలసి తన సమీక్షా నివేదికను సమర్పించింది. ఈ నివేదిక సమర్పణలో భాగంగా ఒక లఘు చలన చిత్రాన్ని కూడా ప్రదర్శించారు. రెండవ స్వచ్ఛంద జాతీయ సమీక్ష నివేదికలో పొందుపరిచే అంశాలతో ఈ లఘుచిత్రాన్ని రూపొందించారు. సమావేశం ప్రారంభంలో నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ కోవిడ్ వైరస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు పోరాటం సాగిస్తున్న అన్నిదేశాలకు తాము సంఘీభావం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. కోవిడ్ మహమ్మారి విసిరిన సవాలును ఎదుర్కొనేందుకు ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద భారత్ చేపట్టిన కార్యక్రమంలో కీలక అంశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఈ నివేదిక రూపకల్పనలో స్థానిక పరిపాలన సంస్థలు, నీతి ఆయోగ్ ప్రమేయం కల్పించింది. పౌర సమాజ సంఘాలు, స్థానిక సంఘాలు, ప్రైవేట్‌రంగం ప్రతినిధులు, దయనీయమైన స్థితిలో ఉన్న పేదవర్గాలకు కూడా ప్రమేయం కల్పించారు. ఈ ప్రక్రియలో భాగంగా భారత్‌లోని ఐక్యరాజ్యసమితి సంస్థ ప్రతినిధులకు, పౌరసమాజ సంస్థలకు నీతి ఆయోగ్ భాగస్వామ్యం కల్పించింది. మన నేతల మాటల్లో అభివృద్ధి ఎప్పుడూ ఆకాశానికి పరుగులు తీస్తూనే ఉంటుంది. కానీ సగానికిపైగా దేశం అర్థాకలితో అలమటిస్తూ ఉంటుంది. మన వార్షికాదాయం పెరుగుదల ప్రపంచ దేశాలను అబ్బురపరుస్తూ ఉంటుంది. అయినా దేశంలోయువతకు ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షల ఊరిస్తూనే ఉంటాయి. మన జిడిపి, సెన్సెక్స్ వృద్ధిరేట్లు అంతకంతకూ పెరుగుతూనే ఉంటాయి. అంతకుమించిన వేగంతో అసమానతలూ, ఆకలిచావులూ వృద్ధి చెందుతుంటాయి. వాపును చూసి బలమనుకునే పరిస్థితికి తెచ్చారు. మన ప్రభుత్వాలు ప్రజాసంక్షేమానికి లెక్కకు మించిన కొత్త కొత్త పథకాలెన్నో ప్రకటిస్తూనే ఉంటాయి. కానీ అవన్నీ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వికటిస్తూనే ఉన్నాయి. ప్రజల భద్రతకు కట్టుదిట్టమైన చట్టాలెన్నోఉంటాయి. అయినా దేశం నిండా హత్యలు, లైంగిక దాడులు నిత్యం జరుగుతూనే ఉంటాయి. పాలకులంతా అవినీతినిర్మూలనకు నిరంతరం దీక్ష బూనుతూనే ఉంటారు. కానీ వారే రోజుకొకరు అవినీతి ఊబిలో కంపుగొడుతుంటారు. ఇటువంటి స్థితిలో అభివృద్ధి అంటే ఏమిటో అర్థంగాక 75ఏళ్లుగా సామాన్య భారతమంతా సతమతమవుతూనే ఉంది. ●

## అదృశ్య వనరుల నుంచి పార్టీలకు

# విరాళాలు రూ.15,078 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** జాతీయ రాజకీయ పార్టీలు అదృశ్య వనరులనుంచి సుమారు 15,077.97 కోట్లరూపాయలు విరాళాలుగా సేకరించాయని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. 2004:05 సంవత్సరం నుంచి 2020:21 సంవత్సరం వరకూ అధృశ్య వనరులనుంచి ఈనిధులు అందినట్లు ఎడిఆర్ వివరించింది. జాతీయ , ప్రాంతీయ పార్టీలకు 2020:21 సంవత్సరంలోనే 690.67 కోట్లు విరాళాలుగా అందినట్లు తేలింది. ఎనిమిది జాతీయ పార్టీలు, 27 ప్రాంతీయ పార్టీలకు అందిన విరాళాలను మాత్రమే విశ్లేషించినటున లెడిఆర్ వివరించింది. భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్‌పార్టీ, తృణమూల్‌కాంగ్రెస్, సిపిఎం, ఎన్‌సిపి, బిఎస్‌పి, సిపిఐ, ఎన్‌పిఇపి పార్టీలకు అందిన ఈ అదృశ్య నిధులపై అంచనాలువేసారు. ఇకప్రాంతీయ పార్టీలపరంగా చూస్తే ఆప్, ఎజిపి, ఎఐఎడిఎంకె, ఎఐఫ్‌బి, ఎఐఎంఐఎం, ఎఐయుడిఎఫ్, బిజెడి, సిపిఐఎంఎల్, డిఎండికె, డిఎంకె, జిఫ్‌పి, జెడిఎస్, జెడియు, జెఎంఎం, కెసిఎం, ఎంఎన్ఎస్, ఎన్‌డిపిపి, ఎన్‌పిఎఫ్, పిఎంకె, ఆర్‌ఎల్‌డి, ఎస్‌ఎడి, ఎస్‌డిఎఫ్, శివసేన, ఎస్‌కెఎం, టిడిపి, టిఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలకు అందిన అదృశ్య విరాళాలను కూడా ఎడిఆర్ వివరించింది. ఆదాయపు పన్ను రిటర్నులను రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి అందించాయి. వీటి ఆధారంగానే అధ్యయనంచేసినట్లు ఎడిఆర్ తెలిపింది. మొత్తంగా జాతీయ పార్టీలు 15,077.97 కోట్లు గుర్తుతెలియని గుప్త వనరులనుంచి సాధించినట్లు ఎడిఆర్ వివరించింది. 20:21లో ఎనిమిది జాతీయ పార్టీలు 426.74 కోట్ల నిధులను గుప్తనిధులుగా రాబట్టాయి. ఇక 27 ప్రాంతీయ పార్టీలు సమిష్టిగా 263.928 కోట్లరూపాయలు వసూలుచేసినట్లు తేలింది. కాంగ్రెస్ పార్టీకి 178.72 కోట్ల నిధులు వస్తే ఈ ఒక్క ఏడాదిలోనే మొత్తం అన్ని పార్టీలకు 426.72 కోట్లు గుప్తనిధులుగా వచ్చాయి. బిజెపి తనకు 100.502 కోట్లరూపాయలు వచ్చాయని తెలిపింది. ఐదు టాప్ ప్రాంతీయ పార్టీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ 96.2507 కోట్లు, డిఎంకె 80.02 కోట్లు, బిజెడి 67 కోట్లు, ఎంఎన్ఎస్ 5.773 కోట్లు, ఆప్ 5.4 కోట్లు అదృశ్యవనరులనుంచి నిధులు వచ్చినట్లు తెలిపాయి. ఇక ఎన్నికల బాండ్లపరంగా 47.06శాతం నిధులు అంటే 690.67 కోట్లు వచ్చినట్లు తేలింది. కాంగ్రెస్, ఎన్‌సిపి సమిష్టిగా కూపన్ల విక్రయం ద్వారా 4261.83 కోట్లు రాబట్టినట్లు తేలింది. ఏడు రాజకీయ పార్టీలపరంగా ఆడిట్, విరాళాల నివేదికల్లో కొంతమేర లోపాలున్నాయి. ఆ పార్టీలు ఎఐటిసి, సిపిఐ, ఆప్, ఎస్ఎడి, కెసిఎం, ఎఐఫ్‌బి, ఎఐయుడిఎఫ్‌పార్టీలున్నట్లు ఎడిఆర్ వివరించింది.

**ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక విశ్లేషణ**

# ప్రపంచదేశాల్లో 60.45కోట్లకు చేరిన కరోనా కేసులు

## 64.83 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఆగస్టు 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 4.54 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 77,547 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 832 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 60.45 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 64.83 లక్షలమంది చనిపోయారు. మరో 43,657 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.93 కోట్లకు చేరుకోగా మరో 1.86 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.యూరోప్ దేశాల్లో 22.07 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 18.99 లక్షలమంది చనిపోయారు. మరో 9337 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 21.41 కోట్లకుపైగా చేరుకోగా మరో 47.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.37 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.20 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 10.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.50 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.18 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.63 లక్షలమంది చనిపోయారు. మరో 13,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 74.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.34 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. మరో 10,558 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.25 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,342 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,08,433 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.21 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 19,114 మంది చనిపోయారు. మొత్తంగాచూస్తే ప్రపంచ దేశాల్లో కరోనా మహమ్మారి మళ్లీ చాపకిందనీరులా విస్తరిస్తున్నట్లు ఆదేశాల్లో నమోదవుతున్న కేసులు స్పష్టంచేస్తున్నాయి.

# సోనాలి ఫొగట్‌కు సింథటిక్ డ్రగ్స్ ఇచ్చారు

## గోవా ఐజి ఓం వీర్‌సింగ్ బిష్ణోయ్ వెల్లడి

**పనాజి, ఆగస్టు 26:** హర్యానా బిజెపి నాయకురాలు, టిక్‌టాక్‌స్టార్ సోనాలిఫొగట్ గోవాలో హత్యకు గురయిన సంగతి తెలిసిందే. ముందు ఆతహత్యగా భావించిన ఈకేసు ఆమె సోదరుడు రింకూ ధాబా ఫిర్యాదుతో హత్యకేసుగా మారింది. దీనికితోడు పోస్టుమార్టం నివేదికలో కూడా సోనాలికి సింథటిక్ డ్రగ్స్ ఇచ్చారన్న అభి ప్రాయాలు వెల్లడి అయ్యాయి. ఈ కేసులో సోనాలి ఫొగట్ సహాయకులు సుధీర్ సాంగ్వాన్, సఖ్వీం దర్ వాసిలను అరెస్టుచేసారు.



పోలీసుల విచారణలో ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. సోనాలిఫొగట్‌కు కర్లీస్ క్లబ్‌లో ఒక సింథటిక్‌డ్రగ్ ఇచ్చారని గోవా ఐజి ఓంవీర్‌సింగ్ బిష్ణోయ్ తెలిపారు. సింథటిక్ డ్రగ్ అని చెప్పారని కానీ ఆ మత్తుపేరు ఏమిటన్నది వెల్లడించలేదన్నారు. ఆ పదార్థాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సోనాలి ఫొగట్‌తో సుధీర్ సాంగ్వాన్, సుఖ్వీందర్ వాసి కర్లీస్‌క్లబ్‌లో పార్టీచేసుకున్నారని, వీరిద్దరిలో ఒకరు సోనాలి ఫొగట్‌తో బలవంతంగా ఒక డ్రింగ్ తాగించినట్లు సిసిటివిఫుటేజిద్వారా తేలింది. ఈ విడియో ఆధారంగా సుధీర్, సుఖ్వీం దర్‌లను గట్టిగా ప్రశ్నించామని, దాంతో ఆడ్రింక్‌లో ఓ రసాయనం కలిపినట్లు అంగీక రించారని, ఆమె అపస్మారక స్థితిలోకి జారుకోగా వారు ఆమెను టాయిలెట్‌లోకి తీసుకెళ్లారని, అక్కడే వారు రెండు గంటలపాటు ఉన్నారని, టాయిలెట్‌లో ఏంజరిగిందన్నది వారు బయట పెట్టడంలేదని, విచారణసాగేకొద్దీ వివ రాలు బయటికి వస్తాయని గోవా ఐజి వివరించారు.



# పాకిస్థాన్‌లో అత్యవసర పరిస్థితి.. 937 మంది మృతి

**ఇస్లామాబాద్, ఆగస్టు 26:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలకు పాకిస్థాన్ అతలాకుతలమైపోయింది. ఈ వరద భీభత్సానికి పాకిస్థాన్‌లో దాదాపు 343 మంది చిన్నారులతో సహా సుమారు 937 మంది మృతి చెందారు. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం జాతీయ అత్యవసర పరిస్థితి విధించింది. ఈ విపత్తులో దాదాపు 30 మిలియన్ల మందికిపైగా ఆశ్రయం కోల్పోయినట్లు పేర్కొంది. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌ఎండిఎ) ప్రకారం, సింధూ ప్రావిన్స్‌లో ఈ వరదల కారణంగా అత్యధిక సంఖ్యలో చనిపోయారని, సుమారు 306 మందికిపైగా తమ జీవనాన్ని కోల్పోయినట్లు పేర్కొంది. అలాగే బలోచిస్తాన్‌లో 234 మంది, పంజాబ్ ప్రావిన్స్‌లో 165 మంది ఖైబర్ పంఖ్తులలో 185 మంది రికార్డుస్థాయిలో చనిపోయారని వెల్లడించింది. పాక్ ఆక్రమిత్ కశ్మీర్‌లో 37 మంది, గిల్గిట్-బాల్టిస్థాన్‌లో తొమ్మిది మంది చనిపోయినట్లు పేర్కొంది. అంతేకాకుండా ఆగస్టులో పాకిస్థాన్‌లో 166.8 మి.మీటర్ల వర్షం కురిసిందని, సగటున 48 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని ఎన్‌ఎండిఎ వెల్లడించింది. ఈ అసాధారణ వర్షాలకు దక్షిణ పాకిస్థాన్‌లోని దాదాపు 23 జిల్లాల్లో బాగా ప్రభావితమయ్యాయని పేర్కొంది. వాతావరణ మార్పుల మంత్రి షెర్రీ రెహ్మాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ దేశవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టమని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని చెప్పారు. భారీ వర్షాల కారణంగా సంభవించిన ఆకస్మిక వరదలు దేశంలోని పలు ప్రాంతాల్లో వంతెనలు కొట్టుకుపోయిన, కమ్యూనికేషన్ వ్యవస్థ, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. పైగా వేలాది మంది నిరాశ్రయులయ్యారని, తినేందుకు ఆహారం లేక అల్లాడిపోతున్నట్లు చెప్పారు. తమకు అంతర్జాతీయ దాతల సాయం అవసరమని నొక్కి చెప్పారు. ప్రస్తుతం పాక్‌లో ముంపుకు గురైన ప్రాంతాల్లో ఆశ్రయం, తక్షణ సహాయ చర్యలు ఆవశ్యకత చాలా ఉందని పేర్కొన్నారు.

# అవి జ్వరం కేసులు, కొవిడ్ కేసులు కావు వెల్లడించిన ఉత్తర కొరియా



**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 26:** తాము కరోనా మహమ్మారిపై విజయం సాధించామని ఉత్తర కొరియా ప్రకటించి రెండు వారాలు అయిందో లేదో మళ్లీ చైనా సరిహద్దులో జ్వరం కేసులు బయటపడ్డాయి. దాంతో అంతంత మాత్రంగా వైద్యసదుపాయాలు ఉండే ఆ దేశంలో మరో వేవ్ విరుచుకుపడుతుందనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ క్రమంలో ఉత్తరకొరియా స్పందించింది. కొత్తగా వెలుగుచూసినవి ఇన్‌ఫ్లూయెంజా కేసులు. ముందుగా అనుమానించినట్లుగా అవి కొవిడ్ కేసులు కాదు. ఈ కేసులు గుర్తించిన వ్యక్తుల్లో జ్వరం సాధారణంగా ఉంది. వారంతా కోలుకున్నారు. అవి కొవిడ్ కేసులు కాకపోవడంతో లాక్‌డౌన్ ఎత్తివేశాం అని అక్కడి అధికారికి మీడియా సంస్థ వెల్లడించింది. సరిహద్దు ప్రాంతంలో బయటపడిన జ్వరం కేసులకు కారణమేమిటో నిర్ధారించేవరకు కిమ్ ప్రభుత్వం సంబంధిత ప్రాంతంలో లాక్‌డౌన్ విధించింది. దాంతో దిగుమతులకు ఆటంకం కలిగింది. అసలే పేదరికంలో మగ్గుతోన్న ఆ దేశాన్ని ఆంక్షలు మరింత దయనీయ పరిస్థితుల్లోకి నెట్టాయి. వైద్య సదుపాయాలు లేకపోవడంతో అందరికీ పరీక్షలు చేయలేకపోవడంతో కరోనా కేసుల్ని మిస్టరీ జ్వరం కేసులుగానే చెప్పుకుంది.

74 మంది మాత్రమే కొవిడ్‌తో చనిపోయారని వెల్లడించింది. ఆ పేద దేశంలో మరణాలు ఇంత తక్కువగా ఉండటం అసంభవమని నిపుణులు అంటున్నారు.



## సిజెఐ వీడ్కోలు సభలో

# దుష్యంత్ దవే భావోద్వేగం

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** సిజెఐ ఎన్వీ రమణ వీడ్కోలు సభలో సీనియర్ లాయర్ దుష్యంత్ దవే భావోద్వేగానికి గురయ్యారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, పార్లమెంట్ మధ్య పరిధులు, సమతౌల్యాన్ని సిజెఐ బాగా ధైర్యంగా పాటించారని దవే అభివర్ణించారు. వెంకట రమణను ఆయన ప్రజా న్యాయమూర్తిగా అభివర్ణించారు. హక్కులు, రాజ్యాంగాన్ని ఆయన నిల బెట్టారని పేర్కొన్నారు. దవే మాట్లాడుతూ, నేను ఈ దేశంలో చాలా మంది తరపున మాట్లాడుతున్నా, మీరు వారి కోసం నిలబడ్డారు. మీరు రాజ్యాంగం, హక్కుల పక్షాల నిలిచారు. మీరు తొలుత బాధ్యతలు స్వీకరించిన సమయంలో కొంత సందేహించాం. ఇప్పుడు చెబుతున్నా, మీరు మా అంచనాలకు మించి రాణించారు. మీరు న్యాయ, కార్యవర్గ, పార్లమెంట్‌ల మధ్య పరిధులు, సమతౌల్యాన్ని బాగా పాటించారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ మాట్లాడుతూ సముద్రం ప్రశాంతంగా ఉంటేనే నౌక కదిలేది. మనం ప్రస్తుతం క్లిష్టపరిస్థితుల్లో జీవిస్తున్నాం. ఇలాంటప్పుడు నౌక కదలడం కష్టం క్లిష్ట సమయాల్లో కూడా సమతౌల్యత పాటించిన వ్యక్తిగా మిమ్మల్ని న్యాయస్థానం గుర్తుంచుకొంటుంది. మీరు కోర్టు గౌరవాన్ని, చిత్తశుద్ధిని కొనసాగించారు. అదే ప్రభుత్వంతో సమాధానాలు చెప్పించింది అని సిబల్ అన్నారు.

# ప్రార్థనలకు వెళ్లకుండా హురియత్ చైర్మన్ అడ్డగింత

**శ్రీనగర్,ఆగస్టు 26:** కాశ్మీర్ మతపెద్ద హురియత్ చైర్మన్ మీర్వాయిజ్ ఉమర్ ఫరూక్‌ను జామామసీదులో ప్రార్థనలకు వెళ్లేందుకు పోలీసులు అనుమతించ లేదు. శుక్రవారం ఆయన తన ఇంటి నుంచి బయలుదేరుతుండగా పోలీసులు ఆయన్ను అడ్డగించారు. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఆయన స్వేఛ్ఛాజీవి అని ప్రకటించిన తర్వాత కూడా తనను అడ్డుకున్నారని మీర్వాయిజ్ ఆరోపించారు. జామియా మసీదుకు తాను 12.40 గంటలకు బయలుదేరానని, కేవలం తాను నమాజ్ కోసమే బయలుదేరినా పోలీసులు తన ఇంటిబయటనే నిలిపివేసారని, లెఫ్టినెంట్ గవర్నర్ ప్రకటనను వారికి చెప్పినా వారు సమ్మతించలేదని అన్నారు. మీర్వాయిజ్‌ను అదుపులోకి తీసుకోలేదని, గతంలో ఆయన తండ్రిని హత్యచేసారని అందువల్లనే ఆయన ఇంటిచుట్టూ సెక్యూరిటీని ఏర్పాటుచేసి ఆయనకు రక్షణ కల్పించామన్నారు. ఆయన ఏంచేయాలనుకున్నా ఆయనేనిర్ణయించుకోవాలని, ఆయన్ను గృహ నిర్బంధంలో ఉంచలేదని, లేదా పోలీసులు అదుపులోకి తీసుకోలేదని ప్రకటించారు. ఈ ప్రకటనతో మీర్వాయిజ్ తాను శుక్రవారం నమాజ్‌ప్రార్థనలకు హాజరవుతానని 370వ అధికరణం రద్దు తర్వాత మొట్టమొదటిసారి జామియా మసీదుకు వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అయితే పోలీసులు అడ్డుకోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని, తన ప్రసంగం వినేందుకు వచ్చిన ఆరాధకులకు కూడా ఈ విధానంవల్ల ఎంతో అసౌకర్యం కలిగిందన్నారు. అలాగే జామియా మసీదుచుట్టూ భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు. టూవీలర్లను కూడా అటుగా వెళ్లనీయలేదు.



మసీదుకు దారితీసే అన్ని రోట్లలోను మొబైల్ బంకర్లు ఏర్పాటుచేసారు. మసీదులోపల శుక్రవారం ప్రార్థనలు మాత్రం అనుమ తించారు. మీర్వాయిజ్‌ను గడచిన మూడే ళ్లుగా శ్రీనగర్‌లోని ఆయన ఇం టికే పరిమితంచేసారు. తనను స్వేఛ్ఛా జీవిగా ప్రకటించినందున తాను తన సహచరులు, పార్టీ ప్రతినిదులను కలుసుకుని వారితో చర్చలు జరపదలిచినట్లు ఆయన పేర్కొనన్నప్పటికీ పోలీసులు మాత్రం అనుమతించలేదు.

# ప్రమాదంలో 3.3 కోట్ల మంది పాస్‌వర్డ్‌లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు26:** ప్రపంచవ్యాప్తంగా 3.3 కోట్ల మంది వినియోగించే పాస్‌వర్డ్ మేనేజర్ 'లాస్ట్‌పాస్' సోర్స్ కోడ్ ఇటీవల హ్యాక్ అయింది. ఈ విషయాన్ని ఆ సంస్థే స్వయంగా ప్రకటించింది. ఓ హ్యాకర్ తమ సిస్టమ్స్‌లోకి చొరబడి సోర్స్ కోడ్, ప్రాపర్టీ ఇన్ఫర్మేషన్‌ను తస్కరించినట్లు పేర్కొంది. కాకపోతే కస్టమర్స్ ఎన్‌క్రిప్టెడ్ పాస్‌వర్డ్ వాలెట్లను మాత్రం హ్యాకర్ అపహరించలేదని తాము భావిస్తున్నట్లు కంపెనీ బ్లాగ్‌లో వెల్లడించింది. సదరు హ్యాకర్ ఓ డెవలపర్ ఖాతా నుంచి డెవలపింగ్ విభాగంలోకి చొరబడ్డాడు. అక్కడ కొన్ని విభాగాల్లోకి యాక్సెస్ సాధించాడు. దీంతో సోర్స్‌కోడ్‌లో కొంతభాగం, టెక్నికల్ ఇన్ఫర్మేషన్ హ్యాకర్ పాలైనట్లు కంపెనీ పేర్కొంది. తాము హ్యాకింగ్‌ను అడ్డుకునే చర్యలు చేపట్టామని వెల్లడించింది. ఇందుకు ఓ సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ సంస్థను నియమించుకొన్నట్లు తెలిపింది. తమ ఉత్పత్తులు సాధారణంగానే పనిచేస్తాయని పేర్కొంది. మరోవైపు వినియోగదారులు పాస్‌వర్డ్‌ల భద్రతపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సోర్స్‌కోడ్ ద్వారా హ్యాకర్ వినియోగదారుల పాస్‌వర్డ్‌లను తెలుసుకోగలుగుతాడని పేర్కొంటున్నారు.

ఈ సంస్థ వినియోగదారుల తరఫున జీమెయిల్, నెట్‌ఫ్లిక్స్ వంటి పలు ఖాతాలకు కఠినమైన ఆటో జనరేటెడ్ పాస్‌వర్డ్‌లను ఇస్తుంది.



# భారత్ ఆర్థికవృద్ధి 7.4%

## ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ముంబయి, ఆగస్టు 26:** భారత్ ఆర్థికవృద్ధి ఈ ఆర్థికసంవత్సరంలో 7.4శాతంగా నమోదవుతుందని, ఇదే స్థాయిలో వచ్చే ఆర్థికసం వత్సరంలో కూడా నమోదవుతుందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆర్థికశాఖ పరంగా సొంత అంచనాలు అభివృద్ధి ఆధారంగా నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది కూడా 7.4శాతమే కొనసాగుతుందని తెలిపారు. ఉత్తమ బ్యాంక్స్ అవార్డు వేడుకల్లో పాల్గొన్న సీతారామన్ మాట్లాడుతూ ఆర్థికవృద్ధి పెరుగుదల సంతృప్తికరంగా ఉందన్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకులు కూడా వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల్లో మరింత వేగంగా ఉంటుందని వెల్లడించినట్లు నిర్మలాసీతారామన్ తెలిపారు. ఆర్థిక శాఖ అంచనాలు కూడా రిజర్వు బ్యాంకు అంచనాలకు సమాంతరంగా ఉన్నాయన్నారు. ప్రపంచ ఆర్థికవృద్ధి మందగమనంతో ఉన్న తరుణంలో భారత్ ఎగుమతులరంగం సవాళ్లు ఎదుర్కొన్నా ఆర్థిక వృద్ధిని నమోదుచేయగలిగామని తెలిపారు. పవర్ డిస్కమ్‌లు, విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు ఇప్పటివరకూ ఈ ఉచితాల భారాన్ని మోసాయని అన్నారు. ఉచితాలభారం ప్రభుత్వంపై ఉండకూడదని బడ్జెట్‌కేటాయింపులు రాబడులు, ఆదాయవనరులను బేరీజు వేసుకున్న తర్వాత మాత్రమే హామీలు ఉండాలని ఆమె తన అభిప్రాయంగా చెప్పారు. ఇలాంటి ఉచిత హామీలు విద్యుత్‌పరంగా ఉన్నాయని, వీటివల్ల డిస్కమ్‌లకు కొంత బకాయిలు పేరుకుపోవడానికి కారణం అయిందని ఆర్థికమంత్రి వివరించారు.

# ఢిల్లీ అభివృద్ధి పనులను కేంద్రం జీర్ణించుకోలేకపోతోంది: సిసోడియా

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** ఢిల్లీలో శుక్రవారం ఒకరోజు ప్రత్యేక సమావేశమైన అసెంబ్లీలో వివాదాస్పదమైన ఢిల్లీ ఎక్సైజ్ విధానంపై ఆప్, బిజెపి ఎమ్మెల్యేలు ఒకరినొకరు నిందించుకుంటూ నినాదాలు చేశారు. దాంతో డిప్యూటీ స్పీకర్ రాః బిర్లా ప్రతిపక్షనేతలను బయటకు పంపాలని సెక్యూరిటీ మార్షల్‌ను ఆదేశించారు. ఎక్సైజ్, ఎడ్యుకేషన్, ఫైనాన్స్ శాఖలను నిర్వహిస్తున్న ఆప్ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇంటిపై సిబిఐ దాడులు నిర్వహించింది. తనిఖీల్లో సిబిఐ సిసోడియాకు వ్యతిరేకంగా ఏమీ నిరూపించలేకపోయింది. బిజెపియేతర రాష్ట్రాల్లో సిబిఐ దాడులు చేయిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సీరియల్ కిల్లర్‌గా వ్యవహరిస్తున్నదని ఆప్‌తో పాటు ఇతర పార్టీలు కూడా అంటున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున మనీష్ సిసోడియా తన కుటుంబంతో పాటు ఆలయానికి వెళ్లే సందర్భంలో సిబిఐ సోదాలు నిర్వహించేందుకు ఆయన నివాసానికి చేరుకుందని సిసోడియా తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న తీరును ఇతర దేశాలు ప్రశంసిస్తున్నాయన్నారు. తాను అక్రమంగా చేసిందేమీ లేదని, అయినా బిజెపి ప్రభుత్వం తన ఇంటిలో సిబిఐ సోదాలు నిర్వహించేందుకు పురమాయించిందని, తన ఇంటిలో ఒకటి కాదు వెయ్యిసార్లు సోదాలు నిర్వహించినా ఏమీ దొరకదని సిసోడియా ఎద్దేవా చేశారు. 14 గంటలపాటు సోదాలు నిర్వహించిన సిబిఐ తన బట్టలు, తన పిల్లల బట్టలు, పడక మంచాలు వంటి వాటిలో కూడా తనిఖీలు నిర్వహిం చిందని అయినా అవినీతికి సంబంధించి ఒక చిన్న ఆధారం కూడా పట్టుకోలేక పోయిందన్నారు. జన్మాష్టమి సెలవు దినం అయినా సిబిఐ సెక్రటేరియట్‌లోని నా కార్యాలయంలో సోదాలు చేసింది. ఢిల్లీ విద్యాభివృద్ధికి పనిచేస్తున్న నేను ఆ పనికి చేస్తున్నందుకు అవ మానంగా భావించాలా అంటూ సిసో డియా వాపోయారు. జాతీయ రాజధానిలో విద్యాశాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రపంచం ప్రశంసిస్తున్నది. ఈ విషయాన్ని కేంద్రంలోని బిజెపి జీర్ణించు కోలేక పోతున్నదన్నారు. బిజెపియేతర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం అభద్రతకు లోనవుతుందన్నారు. ఎక్సైజ్ విధానంపై తనపై వస్తున్న అభియోగాలకు చాలా కాలం బాధపడాల్సి వస్తుందని కొన్ని రోజుల కొంత మంది అన్నారన్నారు. అటువంటి వాటికి నేను కాని ముఖ్యమంత్రి కాని భయపడేది లేదని ఆ వ్యాఖ్యలను ఖండించినట్లు సిసో డియా పేర్కొన్నారు. అంతేగాక నేను రాజకీయాల్లోకి వచ్చింది పదవులు చేపట్టేందుకు కాదు, కేవలం ప్రజలకు మంచి పనులు చేయడం కోసమే వచ్చానంటూ సిసోడియా స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశం బహిష్కృత ప్రతిపక్ష బిజెపి సభ్యులు సిసోడియాను కేబినెట్ నుంచి పంపించి వేయాలని అసెంబ్లీ వెలుపల ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు.





# త్రిసభ్యధర్మాసనానికి 'ఉచితాల' విచారణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 26 :** ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలుచేసే ఉచితతాయిలాల వాగ్దానాలను నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీరమణ శుక్రవారం మరో త్రిసభ్య ధర్మాసనానికి రిఫర్‌చేసారు. న్యాయమూర్తులు సూర్యకాంత్, హిమాకోహ్లిలతోకూడిన సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం ఎన్నికల ప్రజాస్వామ్యంలో నిజమైన అధికారం ఓటర్లదేనని పేర్కొన్నది. ఓటర్లు, పార్టీలు అభ్యర్థులకు న్యాయనిర్ణేతగా ఉంటారనేది కాదనలేని విషయమని తెలిపింది. పనున్నచెల్లింపుదారుల నిధులను ఉపయోగించి అందించే ఉచితాలు పార్టీలప్రజాదరణను పెంచే లక్ష్యంతో రాష్ట్రానికి ఉచితాలు అందించలేని పరిస్థితిని సృష్టించవచ్చని సొలిసిటర్‌జనరల్ భారత ఎన్నికలసంఘం ఇతర పార్టీలుపేర్కొన్నాయి. మేం అన్ని కోణాలనుంచి ఈపరిస్థితిని పరిశీలించామని, అంతిమ నిర్ణయం ఓటర్లచేతుల్లోనే ఉందని పార్టీలపనితీరును వాళ్లే నిర్ణయిస్తారన్నారు. సిజెఐగా తన చివరిపనిరోజున ప్రధాన న్యాయమూర్తి రమణ ఈ తీర్పును వెలువరించారు. ఈ విషయంలో అనేక అంశాలను పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉందన్నారు. 2013నాటి బాలాజీ తీర్పును ప్రస్తావిస్తూ టివిలు మొదలైనవాటిని పంపిణీచేయడం సంక్షేమచర్య అని అది ఉచితప్రయోజనం కాదని అన్నారు. ఉచితాల విషయాన్ని ఇపుడు మరో త్రిసభ్య ధర్మాసనం పునఃపరిశీలన చేస్తుందని సుప్రీం బెంచ్ వెల్లడించింది. ముందురోజు ఈ పిటిషన్ విచారణ సందర్భంగా చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ఉచితాలను వాగ్దానంచేసే ఆచరణకు సంబంధించిన తీవ్రమైన అంశంపై చర్చలు తప్పక జరగాలన్నారు. దానిపై కేంద్రం అఃలపక్ష సమావేశాన్ని ఎందుకు ఏర్పాటుచేయడంలేదని ప్రశ్నించారు. ఉచితాలు ఆర్థిక వ్యవస్థను నాశనం చేయబోతున్నాయని వాటిని నిలిపివేయాలని రాజకీయ పార్టీలమధ్య ఏకగ్రీవ నిర్ణయం వచ్చేంతవరకూ ఇవి ఆగవని కోర్టు వెల్లడించింది.

# డీఆర్డీవో నూతన చైర్మన్‌గా సమీర్ వి కామత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** భారత రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్డీవో) నూతన చైర్మన్‌గా ప్రముఖ శాస్త్రవేత్త సమీర్ వి కామత్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు డీఆర్డీవో చైర్మన్‌గా జి.సతీశ్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. సతీశ్ రెడ్డి స్థానంలో డీఆర్డీవో అధిపతిగా సమీర్ వి కామత్ శుక్రవారం బాధ్యతలు అందుకున్నారు. కొంతకాలంగా డీఆర్డీవో పనితీరు పట్ల కేంద్రం అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ప్రముఖ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందిన సమీర్ వి కామత్‌ను ఏరికోరి నియమించినట్లు భావిస్తున్నారు. 59యేళ్ల సతీశ్ రెడ్డి నాలుగేళ్ల పదవీకాలంలో శుక్రవారంతో ముగిసింది. సతీశ్ రెడ్డిని కేంద్ర రక్షణ మంత్రి సైంటిఫిక్ అడ్వైజర్‌గా నియమించారు. ఇక సమీర్ వి కామత్ ప్రస్తుతం విశాఖపట్నంలో డీఆర్డీవోకు చెందిన నావల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్‌గా భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి శాఖ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఆయన 1985లో ఐఐటి ఖరగ్ పూర్ నుంచి మెటలర్జికల్ ఇంజినీరింగ్ పట్టా అందుకున్నారు. 1988లో అమెరికాలోని ఒహియో స్టేట్ యూనివర్సిటీ నుంచి మెటీరియల్ సైన్స్‌లో పిహెచ్‌డి చేశారు. ఆయన తొలుత డీఆర్డీవో హైదరాబాద్ విభాగంలో సి క్లాస్ సైంటిస్టుగా ప్రస్థానం ప్రారంభించారు 2013లో ఆయనకు హెచ్ క్లాస్ శాస్త్రవేత్తగా పదోన్నతి లభించింది. పదార్థాల యాంత్రిక ప్రవర్తన అంశంలో ఆయన నిపుణుడిగా పేరుగాంచారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ వివిధ ప్రాంతాలకు పలు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 26న, శుక్రవారం కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07795 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, కాచిగూడ నుంచి రాత్రి 10:30 గంటలకు బయల్దేరి శనివారం ఉదయం 10 ఘంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 27న శనివారం తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07796 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు తిరుపతి నుంచి మధ్యాహ్నం 3:30 గంటలకు బయల్దేరి, ఆదివారం తెల్లవారుజామున 3:45 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే ఈ నెల 26న శుక్రవారం హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07691 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ నుంచి రాత్రి 7:00 గంటలకు బయల్దేరి, శనివారం ఉదయం 7 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 27న శనివారం తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్07692 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 8:55 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 10:10 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 28న ఆదివారం కాచిగూడ నుంచి

నాగర్ సోల్ వెళ్లే నెంబర్ 07097 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు కాచిగూడ నుంచి రాత్రి 8:20 గంటలకు బయల్దేరి సోమవారం ఉదయం 8:35 గంటలకు నాగర్ సోల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 29న సోమవారం నాగర్ సోల్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07098 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రాత్రి 10:00 గంటలకు నాగర్ సోల్ నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 9:45 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు మలా ్కజిగిరి, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ధర్బాబాద్, ముద్‌ఖేడ్, నాందేడ్, పూర్ణా, పర్భనీ, జాల్నా, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 30న, మంగళవారం నాందేడ్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07093 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు నాందేడ్ నుంచి మధ్యాహ్నం 1 : 35 గంటలకు బయల్దేరి బుధవారం ఉదయం 10:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 31న బుధవారం యశ్వంతపూర్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్07094 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లు

యశ్వంతపూర్ నుంచి సాయంత్రం 5:20 గంటలకు బయల్దేరి, సెప్టెంబర్ 1న గురువారం మధ్యాహ్నం 3:30 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు ముద్‌ఖేడ్, ధర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, అక్కనపేట, మేడ్చల్, మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి.

## నేటి నుంచి బసవ ఎక్స్‌ప్రెస్‌కు పుట్టపర్తి రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 25 ప్రభాతవార్త కర్ణాటక**రాష్ట్రంలోనిమైసూరు–బాగల్‌కోట్–మైసూర్ ల మధ్య తిరుగుతున్న బసవ డైలీ ఎక్స్‌ప్రెస్ రైలును, ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీ సత్యసాయి ప్రశాంతినిలయం (పుట్టపర్తి)లో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 26 శుక్రవారం నుంచి హాల్టింగ్ (స్టాండింగ్) సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మైసూర్ నుంచి బాగల్ కోట్ వెళ్లే నెంబర్ 17307 బసవ వెక్స్‌ప్రెస్ శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయంలో ప్రతిరోజు రాత్రి 07:33/35 గంటలకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో బాగల్‌కోట్ నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 17308 బసవ ఎక్స్‌ప్రెస్ రైలు శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వేస్టేషన్‌లో ప్రతిరోజు ఉదయం 05:50/52 గంటలకు బయల్దేరుతుందని రైల్వే శాఖ తెలిపింది.



## బిపి మండల్ సిఫార్సులు అమలుతోనే బిసిల అభివృద్ధి సాధ్యం

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

**గుంటూరు అర్బన్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** అన్నీ రంగాల్లో పూర్తిగా వెనకబడిన బీసీల అభ్యున్నతి జరగాలంటే బిపి మండల్ చేసిన సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయాలని ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు.గురువారం బిపి మండల్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వాలు మండల్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపి బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కేశన మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించిన బిపి మండల్ బీసీ కమీషన్ చైర్మన్‌గా బీసీల జీవన ప్రమాణాలను తెలుసుకొని వారి అభ్యున్నతికి అవసరమైన పలు సిఫార్సులు చేశారన్నారు.కానీ పాలకులు మండల్ సిఫార్సులు లక్ష్యపెట్టక బీసీల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు.మెరిట్ ఆధారంగా అర్హత పొందలేని వారికి విద్యా,ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు కల్పించుటతోపాటు అన్ని స్థాయిల్లో ప్రమోషన్లలో 27శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీలు,ఎస్టీల విషయంలో మాదిరిగానే వెనుకబడిన వర్గాలకు వయస్సు మినహాయింపు ఉండాలన్నారు.మండల్ సిఫార్సులు అమలు చేసేందుకు ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు.వయోజన విద్య కోసం ప్రత్యేకించి వెనుకబడిన తరగతులకు,మరియు వెనుకబడిన తరగతి విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పడానికి కాలపరిమితితో కూడిన సమగ్ర కార్యక్రమాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.చట్టసభల్లో బీసీలకు 27శాతం రిజర్వేషన్ అమలుచేయాలన్నారు.దీని ద్వారా బీసీలకు రాజ్యాధికారం లభిస్తుందన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మండల్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్నవారు సంఘ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్,రాష్ర ్టనేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్,తన్నీరు ఆంజ నేయులు, మల్లే ఈశ్వరరావు,కన్నా మాస్టారు, హనుమంతు,కోలా ఆశోక్,డాక్టర్ నుమ్మల శేషయ్య,మిర్చియార్డు చైర్మన్ ఏసురత్నం, పెద్దఎత్తున వివిధ బిసి కులాల సంఘీయులు పాల్గొన్నారు.




## గిరిజన విద్యార్ధుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ధర్నాలో పాల్గొన్న ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్

**విజయవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త** రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, పేద విద్యార్ధుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (టిఎస్ఎఫ్) విజయవాడలో గురువారం మహా ధర్నా నిర్వహించింది. ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కె అక్కులప్ప నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టిన తరువాత గిరిజన విద్యార్ధుల సమస్యలు ఏమాత్రం పరిష్కరించలేదని రాష్ట్రంలో 81 కన్వర్టెట్ గిరిజన గురుకుల పాఠశాలలకు నేటి వరకు స్వంత భవనాలు కూడ లేవని, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ లేకపోవడంతో విధ్యార్ధుల భవిష్యత్తు అంధకారమయిందని వాపోయారు. సంక్షేమ వసతి గృహాల్లో పెరిగిన ధరలకనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జిలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో పనిచేసే వర్కర్లను పర్మినెంట్ చేయాలని, అలాగే టిటిడి దేవస్థాన పాలకమండలిలో గిరిజనులకు అవకాశమివ్వాలని, తగిన రీతిలో రాజకీయ ప్రాతినిథ్యమివ్వాలని, దారిమళ్ళకుండా ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌నిధులను గిరిజన అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేయాలని, గిరిజన ఆశ్రమపాఠశాలల్లో పనిచేసే సిఆర్‌లను వెంటనే రెగ్యులర్ చేయాలని, మైదాన ప్రాంత గిరిజనులకు ప్రత్యేక ఐటిడిఏ లను ఏర్పాటు చేయడం వంటి తదితర డిమాండ్లను ప్రస్తావించి వీటిని వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, జాతీయ కార్యదర్శి రాజ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, జాతీయ సహాయకార్యదర్శి విజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరాజు, దళిత సమాజసేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బిఎన్ రాజు తదితర గిరిజన నేతలు పాల్గొని నిరసన వెలిబుచ్చారు.




సమావేశంలో ప్రసంగిస్తున్న ఇఒ డి భ్రమరాంబ

## దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం: సమన్వయ సమావేశంలో మంత్రి కొట్టు సత్యనారాయణ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 25, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఏటా నిర్వహించే దసరా ఉత్సవాలు ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. గురువారం విజయవాడలో దసరా ఉత్సవ కమిటీ సమన్వయ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేవదాయ శాఖ, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖాధికారులతో జరిగింది. విజయవాడ కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా మంత్రి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ దసరాల్లో ప్రతిరోజూ కనీసం 30 వేల మంది భక్తులు దుర్గమ్మ దర్శనానికి తరలివస్తారని, మూల నక్షత్రం రోజున 2 లక్షల మంది వస్తారని, కానీ ఈ ఏడాది కరోనా ముగియడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారనే అంచనాలను దృష్టిలో వుంచుకుని భక్తులకు కావాల్సిన సౌకర్యాలను రూపొందించాలన్నారు. ఆన్‌లైన్, మాను ్యవల్ రెండు పద్దతుల్లో టికెట్లను అందుబాటులోకి భక్తులకు తేవాలని ఆదేశించారు. ఈ ఏడాది మొత్తం ఘాట్‌రోడ్డు మొత్తం క్యూలైన్లను ఏర్పాటు చేసి విఐపిలను మాత్రం లిఫ్టుల ద్వారా పంపే ఏర్పాటు పై అధికారులు తగు పరిశీలన చేయాలన్నారు. దూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా భక్తులకు దుర్గమ్మ ప్రసాదాలను సరిపడా ఏర్పాటు చేసే చర్యలు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్‌సిస్టం, క్లోక్ రూం, చెప్పుల స్టాండ్ లకు టెండర్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు. జిల్లా యంత్రాంగం కమాండ్ కంట్రోల్ రూం ద్వారా భక్తుల రద్దీని అనుసరించి అధికారులకు తగు సూచనలు చేయాలన్నారు. దసరా ఉత్సవాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలాన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ హరి జవహరలాల్, జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎన్ నుపూర్ అజయ్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిఆర్ఓ కె మోహన్‌కుమార్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ యండి రహుల్లా, టి కల్పలత, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి భ్రమరాంబ, డిసిపి మేరి ప్రశాంతి, ఆలయ స్థానాచార్యులు వి శివప్రసాద్, ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు, ఆలయ ఇఇలు, కోటేశ్వరరావు, రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను ఈనెల 24న ఉదయం .30 గంటల నుండి లెక్కించనున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దర్భముళ్ళ భ్రమరాంబ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.




## రాష్ట్రంలో వాణిజ్య పంటలను పరిశీలించిన తెలంగాణ మంత్రి నిరంజన్‌రెడ్డి

**గుంటూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ దేశాలకు ఆహార ఉత్పత్తులు అందించే శక్తిసామర్థ్యాలు భారతదేశానికి మాత్రమే ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ, మార్కెటిగ్ శాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం ఎపిలోని గుంటూరుజిల్లా కొల్లిపర మండలం వల్లభాపురం గ్రామంలోని ఉద్యాన పంటలను, తెనాలిలోని డాక్టర్ వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను తెలంగాణ మంత్రి పరిశీలించారు. తొలుత వల్లభాపురం గ్రామంలోని అరటి తోటలను సందర్శించారు.. ఈసందర్భంగా ఏ పంటలు వేస్తారు, పంటలు పండటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు. దిగుబడి ఎంత వస్తుంది, తదితర అంశాలపై మంత్రి రైతులను , అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్న సౌకర్యాలను అధికారులు మంత్రికి తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సేంద్రియ ఎరువుల ద్వారా మంచి దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తులు, రైతులు ఆధించిన ధర వస్తాయన్నారు.. ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయంపై దృష్టిపెట్టాలన్నారు.

గతంలో ఎపిలో వివిధ ప్రాంతాలను సందర్శించటం జరిగిందన్నారు. ఇక్కడి రైతులు ఏఏ పంటలను, ఏవిధంగా పండిస్తున్నారు... అనే అంశాలను అధ్యయనం చేయటానికి రావటం జరిగిందన్నారు. ఇక్కడి పంటల ఉత్పత్తికి రైతులు చేపడుతున్న పద్ధతులను తెలంగాణ రాష్ట్రంలో అమలుకు కృషిచస్తామన్నారు. సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం చేయటం ద్వారా డిమాండ్ పెరిగి అధిక లాభాలు వస్తాయన్నారు.రాబోయే రోజుల్లో ఆహార ఉత్పత్తులను పండించటంలో భారతదేశానికి గొప్ప భవిష్యత్ ఉందన్నారు.

అనంతరం తెనాలి పట్టణంలోని వ్యవసాయమార్కెట్ యార్డులోని డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను తెలంగాణ మంత్రి నిరంజన్‌రెడ్డి, తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌తో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో గుంటూరుజిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖ ఎడి సుజాత, కొల్లిపర ఎమ్డీఒ శ్రీనివాసులు, కొల్లిపర, తెనాలి వ్యవసాయ, ఉద్యానశాఖాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీ అరాచకాలు రోజురోజుకి పెరిగి పోతున్నాయి

*నేడు గాంధీ విగ్రహం వద్ద నిరసన - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు*

**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో రోజురోజుకి వైసీపీ అరాచకాలు పేట్రేగిపోతున్నాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరితో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పర్యటనను సొంత నియోజకవర్గంలో అడ్డుకోవడానికి ఎన్ని కుట్రలు చేస్తున్నారో చూస్తున్నామన్నారు. చంద్రబాబు పర్యటన లోకి కార్యకర్తలను పంపి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసుల సహకారంతో వైసీపీ మూకలు ఈ రోజు పేట్రేగిపోయారు. అన్నా క్యాంటీన్ ప్రారంభించడానికి ముందే ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇటీవల సర్వే రిపోర్టులు వైసీపీ ఓడిపోతుందని చెబితే జీర్ణించుకోలేక అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కుట్రలను రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఎదుర్కొంటోందని, శుక్రవారం అనంతపురంలోని క్లాక్ టవర్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేస్తున్నామన్నారు. వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధికార మదంతో వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజావేదిక కూల్చినప్పటి నుంచి భయపెట్టి రాజ్యం ఏలాలని చూస్తున్నా రన్నారు. చట్టసభల్లో కుటుంబ సభ్యులపై మాట్లాడారన్నారు. కుప్పం పర్యటనలో అరాచకం సృష్టించి భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. ఆ ఫ్యాక్షన్ నేతగా, ముఠా నాయకుడిగావ్యవహరిస్తున్నారు. కుప్పంలో జరుగుతున్న ఆటవిక, పాశవిక చర్యను ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి,రాష్ట్ర కార్యదర్శిలు ఆలం నరసనాయుడు, తలారి ఆదినారాయణ, గౌస్‌మొహిద్దీన్, మీసాల మురళీ, లింగారెడ్డి, మారుతి కుమార్‌గౌడ్, కూచిహరి, సరిపూటి రమణ, పూలబాషా, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కుప్పంలో బరితెగించిన టిడిపి వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** కుప్పంలో టీడీపీ కార్యకర్తలు బరితెగించారని,అక్కడ చంద్రబాబు ప్రత్యక్ష ప్రోత్సహంతో విధ్వంసకర ఘటనలు సృష్టించారని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్న సందర్భంగా గడిచిన రెండు రోజులుగా అక్కడ జరుగుతున్న ఘర్షణలపై సజ్జల గురువారం మీడియాతో మాట్లాడుతూ కుప్పంలో టీడీపీ బలహీన పడిందన్నారు.చంద్రబాబు అక్కడ గెలిచేవారి పరిస్థితి లేదన్నారు.దీంతో చంద్రబాబు కళ్ళతో రగిలిపోతున్నారు.కుప్పం ప్రజలు సీఎం జగన్ పాలనలో కుప్పం ప్రజల అభివృద్ధిని చూసారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలో కుప్పంలో టీడీపీ కకావికలమైందన్నారు.కుప్పం ప్రజల గురించి చంద్రబాబు ఏ నాడు ఆలోచించలేదన్నారు. చంద్రబాబు సేవ చేస్తే ప్రజలు ఆయన గురించి ఆలోచిస్తారన్నారు.చంద్రబాబు రెచ్చగొట్టడంతో టీడీపీ నేతలు వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలపై దాడులు చేసారన్నారు.ముందు నుంచే ఉన్న వైకాంగ్రెస్ పార్టీ జెండాలను టీడీపీ శ్రేణులు తొలిగించారన్నారు. చంద్రబాబు వస్తుంటే మీ పార్టీ జెండాలు పెడతారా ? అంటూ దాడులకు దిగారన్నారు.ఈ దాడులకు చంద్రబాబే ప్రథమ ముద్దాయి అన్నారు.జనాన్ని చంద్రబాబేఏ స్వయంగా రెచ్చగొట్టారన్నారు. ముప్పయి ఏళ్ళగా చంద్రబాబు కుప్పంలో దొంగ ఓట్లతో గెలిచారన్నారు. వాటిన్నటికి ఇప్పుడుయ వైకా ంగ్రెస్ దెబ్బతో బ్రేక్‌పడిందన్నారు.దీంతో చంద్రబాబు కుప్పంలో తన ఓటమిని ఊహించుకుని రెచ్చిపోతున్నారన్నారు. చంద్రబాబు,పవన్ మధ్య రహస్య ఒప్పందం ఉందన్నారు.పవన్ వైకాంగ్రెస్ ప్రభుత్వ విముక్త రాష్ట్రం అంటున్నారన్నారు.అంటే సంక్షేమ పథకాలు నిలిపివేయాలని కోరుకుంటున్నారన్నారు. 2014లో ఎందుకు అన్న క్యాంటీన్లు పెట్టలేదన్నారు.2019 ఎన్నికల ముందు వీటిని పెట్టారన్నారు.రూ.వందల కోట్లు బిల్లులు ఎగొట్టారన్నారు.

### తెలంగాణలో 28న అర్బన్ ఫార్మింగ్‌పై శిక్షణ

**హైదరాబాద్, అగస్టు 25, ప్రభాతవార్త:** ఇంటి ఆవాసాలు, బాల్కనీలలో కూర గాయల పెంపకం మీద శిక్షణ ఇస్తున్నట్లు ఉద్యాన శాఖ తెలిపింది. ఈ శిక్షణను ఈ నెల 28వ తేదీన హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఉద్యాన శాఖ శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో సంబంధిత అధికారులు తెలిపారు. ఈ శిక్షణలో నిపుణులచే మిద్దె తోటల సాగు గురించి, ప్రాథమిక అంశాలు, స్థల ఎంపిక, మొక్కల ఎంపిక, మట్టి మిశ్రమం తయారీ విధానం, విత్తనాల ఎంపిక, సేంద్రీయ ఎరువుల యాజమాన్యం, నీటి యాజ మాన్యం, సేంద్రీయ పద్ధతిలో చీడ,పీడల నివారణ గురించి విపులంగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.

## వైద్య విద్యార్థిని హత్యకు వివాహేతర సంబంధమే కారణమా ?

### - కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**హిందూపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన వైద్య విద్యార్థిని అక్షిత (26) హత్యకు వివాహేతర సంబంధమే కారణమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం పట్టణంలోని విడి రోడ్డులోని ఓ లాడ్జిలో అక్షిత మృతి చెందిన విషయం తెలిసిందే. అక్షిత స్వగ్రామం నుండి మహేష్‌వర్మ అనే యువకునితో కలిసి చిక్‌బళ్లాపూర్‌లోని కళాశాలకు వెళుతుండగా మహేషవర్మ మార్గమధ్యంలోని హిందూపురంలో బసచేసి వెళదామంటూ అక్షితపై వత్తిడి తెచ్చినట్లు తెలిసింది. దీంతో బుధవారం వారు ఓ లాడ్జిలో దిగారు. రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ 5 నెలల క్రితం అక్షితకు మహేష్‌వర్మ రైలులో పరిచయమయ్యాడన్నారు. సోషియల్ మీడియా ద్వారా అక్షితతో మహేష్‌వర్మ మరింత చనువుగా వ్యవహరించేవాడన్నారు. అక్షిత ఫోటోలను మార్ఫింగ్ చేసి లొంగదీసుకునేందుకు బెదిరించేవాడన్నారు. ఈ క్రమంలోనే అక్షిత మహేష్‌వర్మ వేధింపులు తాళలేక కుటుంబసభ్యులకు తెలపలేక మానసికవత్తిడికి లోనయ్యేదని హిందూపురంలో లాడ్జిలో దిగిన అనంతరం కూడా మహేష్‌వర్మ అక్షితను బెదిరించసాగాడు. తన కోర్కె తీర్చేందుకు ఒప్పుకోనందున మహేష్‌వర్మ గొంతునులిమి అక్షితను హత్య చేసినట్లు మృతురాలి సోదరుడు శషాంక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. వైద్యవిద్యార్థిని హత్య రెండు తెలుగు రా ష్ట్రాల్లో సంచలనంగా మారింది.



## పాలిఫాక్స్‌లో అంతర్జాతీయ పార్లమెంటరీ కామన్వెల్త్ సమావేశాల్లో అసెంబ్లీ స్పీకరు తమ్మినేని

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** కెనడా దేశంలో పాలిఫాక్స్‌లో అంతర్జాతీయ పార్లమెంటరీ కామన్వెల్త్ సమావేశాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా పలు పార్లమెంటరీ వ్యవస్థ కొనసాగుతున్న దేశాలు,రాష్ట్రాలు నుంచి రాజ్యాంగబద్ధ ప్రముఖులు,ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో మన రాష్ట్ర శాసనసభా స్పీకరు తమ్మినేని సీతారామ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన పలు వర్క్‌షాపులు,సదస్సుల్లో రాష్ట్ర ప్రతినిధుల బృందంతో కలిసి పాల్గొన్న స్పీకరు తమ్మినేని మన దేశ రాజ్యాంగ ప్రాధాన్యత,చట్టసభలు,ప్రభుత్వ పాలన తదితరంశాలపై కీలక ప్రసంగాలు చేసారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్ట సభల పాత్ర అనే అంశంపై ఆయన ఆయా దేశాలు,రాష్ట్రాల ప్రముఖులతో జరిగిన ఇష్టాగోష్టుల్లో ప్రభుత్వ పాలన,రూల్ ఆఫ్ లా గురించి వివరించారు.చట్టసభలు జరుగుతున్న తీరు, ప్రజా సంక్షేమం దృష్ట్యా విభిన్న పక్షాల నడుమ సభలో ఆరోగ్యవంతమైన చర్చ,పలు అంశాలపై ఆయా దేశాల,రాష్ట్రాల సభాపతులతో అభిప్రాయాలను స్పీకరు తమ్మినేని పంచుకున్నారు.ఈ సందర్భంగా స్పీకరు తమ్మినేని ఒక ప్రకటన చేస్తూ సమావేశంలో పాల్గొన్న ఆయా దేశాల ప్రముఖులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు చట్టసభల బలోపేతానికి నాంది నిలిచేలా ఉన్నాయన్నారు.

లోక్‌సభ స్పీకరు ఓం బిర్లాతో కలిసి ఈ సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.తన సతీమణి వాణిశ్రీతో కలిసి తమ్మినేని పాలిఫాక్స్‌లో పలు ప్రదేశాలను సందర్శించారు.

# పేదరికం విద్యకు ఆటంకం కారాదు

# విద్యలో విప్లవాత్మక మార్పులు

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త** పేదరికం విద్య అడ్డు కాకూడదనే సదుద్దేశంతో అమ్మఒడి, విద్యాదీవేన, విద్యావసతి తదితర సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరానికి విచ్చేసిన ఆయన సిరిపురం సమీపంలో వున్న ఏయూ కాన్వికేషన్ హాల్లో జరిగిన మైక్రో సాఫ్ట్ అప్ స్కిల్లింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, చదువుకున్న డిగ్రీకి జాబు ఓరియెంటెడ్ కోర్సులతో ముడిపడి వుంటే తప్పకుండా ఉపాధి అవకాశాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచించి మైక్రోసాఫ్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదురు ్చకుందన్నారు. దేశ చరిత్రలోనే గర్వించదగ్గరోజు అని, సుమారు 36 వేల మంది విద్యార్థులకు మైక్రో సాఫ్ట్ సర్టిఫికేట్లను అందజేస్తున్న గొప్పదినమన్నారు. మైక్రోస్టాఫ్ట్‌లో క్వాలిఫై అయిన విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఏడాది నవంబర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మిగిలిన వారికి కూడా మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్లు అందనున్నాయన్నారు. మైక్రోసాఫ్ట్‌లో శిక్షణ పూర్తిచేఉకున్న వారు పోటీ పరీక్షల్లో పాల్గొని మంచి ఉద్యోగాలు సంపాదించగలరని తెలిపారు. కేవలం పది నెలలు శిక్షణ పూర్తి చేసుకొని మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్లను పొందడం గర్వనీయమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని, చదువుతోనే పేదరికం నుంచి బయటపడగలరని అభిప్రాయం వ్యక్తంచేశారు. 18 నుంచి 23 సంవత్సరాల మధ్యలో ఎంతమంది పిల్లలు పాఠశాల, కళాశాల స్థాయికి వెళ్తున్నారన్నది, ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో 26శాతం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఇలా జరుగుతుందని ఆయన చెప్పారు. ఇంగ్లీషు మీడియం లేకపోతే భవిష్యత్ లేదనే దృష్టితోనే, ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సర్టిఫికేట్ ద్వారా 36 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని ఆయన ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమానికి ముందుగా ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి ప్రసంగిస్తూ దేశ చరిత్రలోనే ఇంతమందికి రాష్ట్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్లను ప్రధానం చేయడం ఇదే ప్రథమం అన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్ర విద్యార్థులు ప్రావీణ్యత సాధించి, ఉపాధి పొందాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. మైక్రోసాఫ్ట్ సంస్థతో మాట్లాడి రాష్ట్రంలోని ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇప్పించడంలో ముఖ్యమంత్రి కృషి మరువలేనిదని కొనియాడారు.

**ఉద్యోగాల దిశగా.. పాఠ్య ప్రణాళిక**

ఏపీలో పాఠ్య ప్రణాళికలో సమూల మార్పులు తీసుకువచ్చినట్టు సీఎం జగన్మోహన్‌రెడ్డి వివరించారు. ఉద్యోగాల సాధనే ధ్యేయంగా, నైపుణ్యాలను పెంచేదిగా పాఠ్యప్రణాళికను తీర్చిదిద్దామన్నారు. సర్టిఫైడ్ కోర్సులను అందిస్తున్నట్టు వివరించారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ కూడా పెద్ద సమస్య వుందని, మనకు డిగ్రీలు వుంటున్నాయి కానీ వాటి మీద ఉద్యోగాలు వస్తున్నాయా? లేదా? అన్న విషయాన్ని మనం ప్రశ్నించుకోవాలన్నారు. ఉద్యోగాల కల్పన దిశగా చదువులుండాలని ఆయన వివరించారు.

**కరికుళంలో రూపురేఖలు మార్పు..**

కరికుళంలో రూపురేఖలు మార్చే గొప్ప కార్యక్రమం జరగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మొట్టమొదటి సారిగా చదువుకున్న డిగ్రీకి జాబ్ ఓరియంటెడ్‌గా అడుగులు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పిల్లల చదువులతో పాటు స్కిల్స్‌కు సంబంధించిన అవసరాలను గుర్తించి వారి స్కిల్స్‌ను డెవలప్ చేసే విధంగా అడుగులు పడుతున్నాయన్నారు. ఆన్‌లైన్ వర్టికల్స్ డెవలప్‌చేయడం, ఆన్‌లైన్ స్కిల్స్ ద్వారా స్కిల్స్ సర్టిఫికేషన్స్‌ను కూడా క్రెడిట్ ట్రాన్స్‌ఫర్స్‌లో భాగంగా పెట్టడం, ప్రతీ స్టూడెంట్‌కు ఇంటర్న్‌షిప్ తప్పనిసరిగా తీసుకురావడం, కరికుళం కూడా జాబ్ ఓరియంటెడ్‌గా తీర్చిదిద్దడం, ఇవన్నీ ఎందుకు చేస్తున్నామో ఆలోచన చేయాలని కోరుతున్నాని సీఎం జగన్ పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చేతులమీదుగా మైక్రోసాఫ్ట్ శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్య క్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడుదల రజని, మేయర్ హరి వెంకటకుమారి, జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కరణం ధర్మశ్రీ, అదీప్‌రాజ్, మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధి నవదీప్ సింగ్ పాల్, లింక్డ్ ఇన్ ఇండియా ప్రతినిధి సాబా కరీం, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, వీఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్ట్

# 1న సిడబ్ల్యుసితో రాష్ట్ర జలవనరుల శాఖ భేటీ

## పోలవరం ప్రాజెక్టుకు రూ.10 వేల కోట్ల అడ్‌హాక్ నిధుల వ్యవహారం

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును సత్వరం పూర్తి చేసే ందుకు రూ.10వేల కోట్లు అడ్‌హాక్‌గా ఇవ్వాలన్న ప్రతిపాదనపై చర్చించేందుకు సెప్టెంబర్1న రాష్ట్ర జలవనరులశాఖ అధికారులు, కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) అధికారులు సమావేశం కానున్నారు. ఈ సమావేశం వర్చువల్ విధానంలో జరుగుతుందని అధికారుల సమాచారం. ఈ సమావేశంలో చరి ్చంచిన అంశాల ఆధారంగా పోలవరానికి నిధుల విడుదలపై కేంద్ర జల్‌శక్తి శాఖకు సీడబ్ల్యూసీ నివేదికను అందిస్తుంది. ఈ నివేదికను కేబినేట్ ఆమోదం కోసం జల్‌శక్తి శాఖ పంపుతుంది. కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపిన తరువాత కేంద్ర ఆర్థికశాఖ నిధుల విడుదలకు అనుమతినిస్తోంది. ప్రధాని నరేంద్రమోడీని ఇటీవల ఢిల్లీలో కలుసుకున్న ఏపీ సీఎం జగన్ పోలవరం ప్రాజెక్ట్‌ను శరవేగంగా పూర్తి చేయడానికి కేంద్ర సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో 2017-18 ధరల ప్రకారం సవరించిన అంచనాల మేరకు నిధులు ఇవ్వాలని సీఎం జగన్ కోరారు. కేంద్ర జలసంఘం సాంకేతిక సలహా కమిటీ(టీఏసీ) నిర్ధారించినట్లు ప్రాజెక్ట్ నిరా ్మణ వ్యయం రూ.55.656.87కోట్లు వ్యయాన్ని ఆమోదించాలని సీఎం జగన్ ప్రధాని మోడీని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి వ్యయం వ్యయం చేసిన రూ.2,863కోట్లును రీఎంబరు ్సమెంటు చేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి రూ.10వేల కోట్లును అడ్‌హాక్‌గా ఇవ్వాలని కోరారు. సహాయ, పునరావాస(ఆర్‌అండ్‌ఆర్) ప్యాకేజీ కింద నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) రూపంలో చెల్లించాలన్నారు.

ప్రధానితో సీఎం జగన్ సమావేశమై రాష్ట్ర సమస్యలపై విజ్ఞాపన పత్రం అందించిన నేపథ్యంలో ఇప్పటికే ఏపీ ఆర్థిక అంశాల పరిష్కారంపై ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాద్ నేతృత్వంలో ప్రధాని ఏర్పాటు చేసిన కమిటీ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గ ్గన రాజేంద్రనాథ్, వైకాంగ్రెస్‌పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డితో సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో పోలవరంతో నిధుల విడుదల సహా, భోగాపురం విమానాశ్రయానికి అనుమతి. విభజన హామీల అమలుపై కేంద్రం సానుకూలతను వ ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టును సత్వరం పూర్తి చేసే ందుకు రూ.10వేల కోట్లు అడ్‌హాక్‌గా ఇవ్వాలన్న ప్రతిపాదనపై చర్చించేందుకు సెప్టెంబర్1న రాష్ట్ర జలవనరులశాఖ అధికారులు, కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) అధికారులు సమావేశం కానున్నారు.

# వ్యయాలను అదుపు చేసుకుంటూ ఆలయం చేరిన వెండి!



**శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త:** శివయ్య వెండిని ఆలయానికి చేర్చటానికి అధికారులు రూపొందించిన అన్ని వ్యయాలను పొదుపు చేసుకుంటూ ఆలయదర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వెయ్యి కిలోల వెండిని భద్రంగా ఆలయంలోని స్ట్రాంగ్ రూంకు చేర్చారు. గురువారం రాత్రి వెండి ఆలయానికి చేరింది. దేవస్థానంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి వెండి కొరత లేకుండా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబులు నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఆలయంలో 1994 నుంచి పూజలు జరుపుకున్న భక్తులు నాగపడగల రూపంలో సమర్పించిన వెండినికరగించి సుమారు 16టన్నుల వెండిని విక్రయించటంలో ఇఓ భ్రమరాంబ కీలకంగా వ్యవహారించారు. ప్రస్తుతం రాబోవు రోజుల్లో వెండి కొరత లేకుండా ఇఓ వికెసాగర్‌బాబు చర్యలు తీసుకున్నారు. ఇద్దరు దేవాదాయశాఖ ఉద్యోగులే. ఈ నెల 24న హైదరాబాదులోని ప్రభుత్వ మింట్‌లో రూ.6.30కోట్లకు వెండిని కొనుగోలు చేసారు. దీనిని ఆలయానికి రప్పించుటకు అధికారులు రక రరాల మార్గాలను ప్రతిపాదనలను ప్రతిపాదించారు. ముఖ్యంగా కొనుగోలు చేసిన వెండిని విమానంలో చేర్చటానికి ఒక్కొక్క కడ్డీ 30కిలోల చొప్పున ప్యాకింగ్ చేయటానికి సూచించారు. ఇందుకు విమానం చార్జిలు రూ.17వేలు అని సూచించారు. దీనికి ఇన్సురెన్సుగా బిల్ సొమ్ముల మీద 1 శాతం అంటే రూ.6.3లక్షలు చెల్లించాలని సూచించారు. మరో అంశం సెక్యూరిటికి రూ.3.5లక్షలు అని పొందుపరచారు. అంటే మరో రూ.20లక్షలుగా పొందుపరచారు. అయితే వీటిని గమనించిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివయ్య సొమ్ము అంత ఖర్చుపెట్టడం ఇష్టం లేదని తాము వెళ్ళిన నాలుగు వాహనాల్లో నాలుగు 250కిలోల వెండిని తరలించారు. శివయ్యకు సుమారు రూ.20లక్షలు ఆదా చేసారు. వెండితో కూడా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి అకౌంటెంట్ యుగంధర్, బాలాజిలు ఉన్నారు.

# ఉచితంగా లక్ష మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

- గణేశ నవరాత్రులను పర్యావరణహితంగా జరుపుకోవాలి
- పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వా ములు కావాలని హెచ్‌ఎండిఎ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అన్నారు. ఈనెల 31న వినాయకచవితి పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఎంఎయుడి కార్యాలయంలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ బి.రాజమౌళి, అదనపు సంచాలకులు నాగయ్య కాంబ్లే, సంయుక్త సంచాలకులు డిఎస్ జగన్, డి శ్రీనివాస్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, సహాయ సంచాలకులు ఎం.యామని, హెచ్‌ఎండిఎ ఎస్‌ఈ పరంజ్యోతి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరావు, రాధ, హెచ్‌ఎండిఎ, పురపాలక శాఖ సిబ్బందికి మట్టి విగ్రహాలను పంపణీ చేశారు.

పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవటం వల్ల పిల్లల్లో పర్యావణం పట్ల అవగాహన, చైతన్యం పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2017 నుంచి మట్టి విగ్రహాలను హెచ్‌ఎండిఎ ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని 2017లో 30వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తే 2022లో లక్షల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా 39 ప్రాంతాలతో పాటు ఒక మొబైల్ వెహికిల్స్, ఐద రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ద్వారా ఈనెల 25వ తేది నుంచి 30వ తేది వరకు మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహాల పంపిణీకి పర్యవేక్షణకు ప్రాంతాలు వారి ఇంచార్జ్ అధికారులను నియమించారు.




# సీమ మీదుగా నర్సాపూర్

## యశ్వంతపూర్-నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వేరాయలసీమ జిల్లాల మీదుగా నర్సా పూర్-యశ్వంతపూర్-నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07153 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈన ఎల 28న ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 9:45 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29న, సోమవారం మధ్యాహ్నం 2:20 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 9:00 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లు, పాలకొల్లు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మల్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్, గుత్తి అనంతపురం, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, పెనుకొండ, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# విశాఖ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతలో

## గ్రేటర్‌కు వండర్ బుక్ ఆఫ్ రికార్డు

## వెల్లడించిన మేయర్ గొలగాని

**విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త** విశాఖ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతలో జీవీఎంసీ 'వండర్ బుక్ ఆఫ్ రికార్డు'ను కైవసం చేసుకుంది. ఈమేరకు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ఒక ప్రకటనను విడుదల చేశారు. శుక్రవారం నిర్వహించిన విశాఖ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతకు రాష్ట్ర ప్రభుత్వం, న్యూయార్క్కు చెందిన పార్లే ఫర్ ద ఓషన్ ఎన్జీవో ప్రతినిధులు సంయుక్తంగా సాగర తీర పరిశుభ్రతకు శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కూడా భాగస్వామి అయిందని మేయర్ వివరించారు. 22,157 మంది పౌరులు స్వచ ్ఛందంగా ఈ పరిశుభ్రతా కార్య క్రమంలో పాల్గొన్నారని కమిషనర్ లక్ష్మీశ వివరించారు. విశాఖ నగరంలో ఇంతమంది భాగస్వామ్యంతో అతిపెద్ద కార్యక్రమం నిర్వహించడం, ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని తలపెట్టినందుకు ప్రతి అధికారిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభినందించారని పేర్కొన్నారు. ఈ రికార్డును జీవీఎంసీ సొంతం చేసుకోవడం పట్ల నగర ప్రజలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగ అధికారులందరికీ కమిషనర్ లక్ష్మీశ కృతజ్ఞతలు తెలిపారు.

# పారిశ్రామిక వేత్తలకు, కార్మికులకు మేలు చేసేలా

## చట్టాల రూపకల్పన - సిఎం వైఎస్ జగన్

*- 47వ జాతీయ కార్మిక సదస్సు ముగింపు కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సిఎం*

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక వేత్తలకు, కారి ్మకులకు మేలు చేసేలా చట్టాలను రూపకల్పన చేస్తామని, నూతన పరిశ్రమల ఏర్పాటుకు అండగా నిలుస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తిరుపతిలో జరుగుతున్న 47వ జాతీయ కార్మిక సదస్సు ముగింపు కార్యక్రమంలో ఏపీ సీఎం జగన్ తాడేపల్లిని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ సందేశం ఇస్తూ 19 రాష్ట్రాల నుంచి తిరుపతిలో జరుగుతున్న సదస్సుకు ప్రతినిధులు రావడం సంతోషమన్నారు. ఒక జాతీయ సదస్సుకు తిరుపతిని వేదికగా చేసిన కేంద్రమంత్రి భూపేంద్రయాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పారిశ్రామీక రంగానికి అత్యంత సమర్థనీయమైన సహకారం ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం నూతన పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులను ఆహ ్వనిస్తోందన్నారు. రాష్ట్రంలో కట్టుదిట్టమైన పారిశ్రామిక విధానం, కార్మిక సంక్షేమం, భద్రత ప్రత్యేక చట్టాలను చేసిందన్నారు. గత రెండు రోజులుగా ఈ సదస్సులో చర్చించిన అంశాలు కార్మిక చట్టాల పటిష్టతకు మరింతగా ఉపయోగపడతాయని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

# కొత్త ఎక్సైజ్ పాలసీలో మా డిమాండ్లు పరిగణనలోకి తీసుకోండి

## కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు బార్ అండ్ రెస్టారెంట్ల అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రకటించ బోయే నూతన ఎక్సైజ్ పాలసీలో తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్స్‌ల డిమాండ్లను పరిగణలోకి తీసుకుని పాలసీని ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్స్ లైసెన్సీ అసోసియేషన్ ఎక్సైజ్‌శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కోరింది. ఈమేరకు అసోసియేషన్ సలహాదారు బాలరాజ్‌గౌడ్, అధ్యక్షులు జి.దామోదర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అంద జేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బార్ లైసెన్స్ ఫీజును ప్రస్తుతం వైన్‌షాప్ వారు చెల్లిస్తున్న మాదిరిగా ఆరు వాయిదాలలో అనగా ప్రతిరెండు నెలల ఒకసారి బ్యాంక్ గ్యారెంటీ లేకుండా చెల్లించుకునే అవకాశం కల్పించాలన్నారు. అలాగే బార్లకు ఇచ్చే మద్యం కోటా పరిమితిని 5టైమ్స్ నుంచి 8టైమ్స్‌కు పెంచాలన్నారు. అలాగే వైన్‌షాపుల వారికి ఇస్తున్న మాదిరిగా ఎంఆర్‌పి రౌండింగ్ ఆఫ్ ను మద్యం కోటాలో కలపకుండా మద్యం సరఫరా చేసి టర్నోవర్ టాక్స్ (టిఓటి)ను 13. 6శాతం నుంచి 10శాతం చేయాలన్నారు. అలాగే బార్‌లైసెన్స్ కాలపరిమితిని 5సంవత్సరాల కు ఒకసారి రెన్యూవల్ చేసుకునేలా వెసులుబాటు కల్పించాలన్నారు. దీంతోపాటు బార్ వేళలను 9గంటల నుంచి రాత్రి 1గంటల వరకు నడుపుకునేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా బారు వైన్‌షాప్‌కు మద్యలో ఇంతకు ముందు 100మీటర్లు ఉండేదని కానీ ఈమధ్య ఈరూల్ తీసివేయడంతో ప్రస్తుతం కక్ష సాధింపులతో లైసెన్సీలు పక్క, పక్కనే పెట్టడానికి ముందుకు వస్తున్నారని దీంతో ఇద్దరు నష్టపోతున్నారన్నారు.

# సైనికులను గౌరవించుకోవాలి..

## భారంగా పరిగణించరాదు : మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అమరవీరుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా, ఇతరు సదుపాయలను నిలిపివేసి, కేవలం ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తామని కర్నాటక కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి కెటిఆర్ స్పందించారు. జాతీయ వాదం గురించి పెద్దగా మాట్లాడే పార్టీ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అవమానకరం అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. సాయుధ దళాల్లో పనిచేసిన సైనికులను మనం గౌరవించుకోవాలే కానీ ఆర్థిక భారంగా పరిగణించరాదన్నారు. ఈ నిర్ణయాన్ని కర్నాటక ప్రభుత్వం ఉప సంహరించుకుంటుందని ఆశిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు నిన్న జరిగిన కేబినెట్ మీటింగ్ కర్నాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

# అన్ని అంశాలకు కోర్టును ఆశ్రయించాల్సివస్తోంది

## ప్రశ్నిస్తే బిజెపి నేతలపై తప్పని టిఆర్ఎస్ నేతల దాడులు


## బిజెపి సీనియర్ నేత రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తాము అంశాలకు కోర్టును ఆశ్రయిస్తే తప్ప అనుమతులు రావడం లేదని బిజెపి సీనియర్ నేత రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నేతలు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తున్నారన్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ సిటీ పోలీసు యాక్టు-30 అమలుకు ఉత్తర్వులు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. శుక్రవారం హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బిజెపి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలంటూ పిలుపునిచ్చారు. బిజెపి ఏ కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం హౌస్‌అరెస్టులు చేస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేయవద్దని హౌజ్ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అన్నారు. తెలంగాణలో ఎవరు మంటలు పెడుతున్నారో సిఎం కెసిఆర్ తెలుపాలన్నారు. కెసిఆర్ కుమార్తెను ఓడించారని నిజామాబాద్ ఎంపి అరవింద్‌ను నియోజకవర్గంలో తిరగనివ్వడం లేదన్నారు. తెలంగాణలో స్వేచ్ఛ పోయిందన్నారు. గుండాయిజం నడుస్తుందని, టిఆర్ఎస్ తెలంగాణలో మంటలు పెడుతున్నారు. మునుగోడులో బిజెపిలో చేరిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. బండి సంజయ్ పాదయాత్రను వెయ్యి కిలోమీటర్లకు చేరుకుందన్నారు. ఈ వెయ్యి కిలోమీటర్లు తిరిగినా ఒక్క చిన్న సంఘటన కూడా జరగలేదన్నారు. జనగామ జిల్లాలో ఓ మంత్రి కావాలని పాదయాత్రపై దాడి చేయిం చారన్నారు. బిజెపి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక శాంతిభద్రతల పేరుతో అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షులు నడ్డా వస్తే ఎందుకు భయపడుతున్నారన్నారు. ఆర్ట్స్ కళాశాలకు రూ.5లక్షలు కట్టిన తరువాత బహిరంగ సభకు అనుమతి లేదంటున్నారు. చట్టాన్ని ఉల్లంగించిన పోలీసులు అధికారులపై బిజెపి అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు అధికారులను సిఎం కెసిఆర్ ఉపయోగించుకుంటూనే బిజెపి, ఇడి సిబిఐలను ఉపయోగించుకుంటుందన్నారు.

# ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఉద్యోగవకాశాలను ధ్వంసం చేస్తోన్న మోడీ సర్కారు

- నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దు ఉద్యమం మరింత ఉధృతం కావాలి
- ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి జి.సంజీవరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 26, ప్రభాతవార్త:** దేశం ఆర్థిక మందగమనంలో కూరుకు పోతూ, లక్షలాది మంది ఉద్యోగులు, ఉద్యోగాలు, ఉపాధి కోల్పోతుంటే ఉపాధినిస్తూ, లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తూ ఉద్యోగ వకాశాలను ధ్వంసం చేస్తోందని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి జి.సంజీవరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళ్యాణమంటపంలో ఐఎన్‌టియుసి తెలంగాణ, ఎపి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మరోసారి ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర విభాగం నేత ఆర్‌డి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు పెద్దసంఖ్యలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంజీవరెడ్డి మాట్లాడారు. ప్రధానమంత్రి మోడీ ప్రైవేటీకరణ విధానాల వల్ల ఆయనకు సన్నిహితంగా ఉండే కొంతమంది కార్పొరేట్ స్నేహితులు లబ్ధి పొందుతున్నారని, వీరి లబ్ధికోసమే ప్రభుత్వరంగ సంస్థలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పార్టీ దేశంలోని కార్మికుల హక్కుల రక్షణ, శ్రేయస్సు కోసం అనేక చట్టాలను తీసుకువచ్చిందని, నేడు మోదీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్‌కోడ్ చట్టాలను తీసుకువచ్చి దేశంలోని కార్మికుల హక్కులన్నీ హరించివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా కార్మికుల వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు పూర్తిగా దెబ్బతింటాయని అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలను దేశవ్యాప్తంగా మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల వైఖరి అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు శ్రామికవర్గం బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టిసి నేతలు రాఘవయ్య, రాకేశ్వర్‌పాండే, బాబా సలీమ్ పాషా, జనక్ ప్రసాద్, ప్రకాశ్‌గౌడ్, నాగన్నగౌడ్, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, క్రాంతికుమార్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఐఎన్‌టియుసి తెలంగాణ, ఎపి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ఎంపి, జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డిని సత్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర నేత ఆర్‌డి.చంద్రశేఖర్ తదితరులు



## భారత్, పాక్ మ్యాచ్ టిక్కెట్లకు ఫుల్ డిమాండ్!

**దుబాయి:** ఆసియాకప్‌లో భారత్ పాకిస్తాన్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతుంటాయి. ప్రారంభించిన కొన్ని నిమిషాలకే అన్ని టికెట్లు అమ్ముడుపోతాయి. ఐసిసిలాంటి మేజర్ టోర్నీలకైతే మరింత డిమాండ్ ఉంటుంది. ఇపుడు తాజాగా ఆసియాకప్ పోటీల్లో భార్ పాక్ మ్యాచ్‌కు ప్రకటించిన టికెట్లు అన్నీ కూడా అమ్ముడయిపోయాయి. ఆసియాకప్ తర్వాత రెండునెలల్లోనే ఆస్ట్రేలియా వేదికగా జరిగే టి20 ప్రపంచకప్‌లో కూడా భారత్ పాక్‌లు మరోసారి తలపడతాయి. ఈమ్యాచ్‌కు ఫిబ్రవరిలోనే టికెట్లు విడుదలచేస్తే ఐదునిమిషాల్లోనే టికెట్లన్నీ మాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. ఇపుడు ఐసిసి భారత్ పాక్‌మ్యాచ్ చూడాలనుకునే అభిమానులకు మరో నాలుగువేలకుపైగా స్టాండింగ్‌రూమ్ టికెట్లు విడుదలచేసింది. ఒక్కో టికెట్ ధర 30 ఆస్ట్రేలియా డాలర్లు మన కరెన్సీలో సుమారు రూ.1670గా ఉంది. మొదట వచ్చినవారికి మొదట పద్ధతిలో కేటాయిస్తున్నది. భారత్‌పాక్‌మ్యాచ్‌కోసం మరికొందరు అభిమానులకు ఛాన్స్ ఇచ్చాం. అక్టోబరు 23న ఆదివారం భారత్‌పాక్‌లమధ్య పోరు జరుగుతుంది. టీమిండియా పాక్ మ్యాచ్‌కున్న క్రేజ్‌ను దృష్టిలోపెట్టుకుని ఈనిర్ణయం తీసుకున్నామని వీటితోపాటు ఐసిసి ఆతిథ్యం, ఐసిసి ట్రావెల్స్ అండ్ టూర్స్‌ప్రోగ్రామ్స్ తరపున పరిమిత సంఖ్యలో ప్యాకేజిలుకూడా అందుబాటులోకి తెచ్చామని, నవంబరు 13న జరిగే మెగా టోర్నీ ఫైనల్‌మ్యాచ్ టికెట్లు కూడా అందుబాటులో ఉంచినట్లు ఐసిసి వెల్లడించింది.

## శతాధిక టెస్ట్‌మ్యాచ్‌క్రికెటర్‌గా
## ఇంగ్లండ్‌పేసర్ జేమ్స్ ఆండర్సన్‌రికార్డు



**మాంచెస్టర్:** ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ అరు దైన రికార్డుసాధించాడు. క్రికెట్ చరిత్రలోనే మరెవ్వరికీ సాధ్యంకాని రికార్డు అందుకున్నాడు. సొంతగడ్డపై 100 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన తొలిప్లేయర్‌గా ఆండర్సన్ చరిత్రకెక్కాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్ట్‌తో ఆండర్సన్ ఈ రికార్డు చేజిక్కించుకున్నాడు. 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ ఉన్న క్రికెట్ దిగ్గజం సచిన్ టెలండూల్కర్‌కు కూడా ఈ రికార్డు సాధ్యం కాలేదు. సచిన్ సొంతగడ్డపై 94 మ్యాచ్‌లు మాత్రమే ఆడి ఈజాబితాలో రెండోస్థానంలో నిలిచాడు. ఆసీస్ దిగ్గజం రికీ పాంటింగ్ ష్వదేశంలో 92 టెస్టులతో మూడోస్థానంలో ఉంటే ఇంగ్లండ్ సీనియర్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్ 91 టెస్టులతో నాలుగోస్థానంలో ఉన్నాడు. ఆండర్సన్ తర్వాత స్వదేశంలో వందటెస్టులు ఆడే అవకాశం ప్రస్తుతం స్టువర్ట్‌బ్రాడ్‌కు మాత్రమే ఉంది. ఇటీవలే 40వ ఏట ప్రవేశించిన ఆండర్సన్ వయసు మీదపడుతున్నా బౌలింగ్‌లో మాత్రం అదే పాటవం కొనసాగించాడు. ఇంగ్లండ్ తరపున 174 టెస్టులు ఆడి 658 వికెట్లు తీసాడు. అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో ఆండర్సన్ మూడోస్థానంలో ఉన్నాడు

## ఆసియాకప్‌లో పాక్‌పై భారత్ గెలుపు తథ్యం
### విండీస్ మాజీ క్రికెటర్ స్కాట్ స్టైరిస్



**వెల్లింగ్టన్:** ఆసియా కప్‌లో పాకిస్థాన్‌ను భారత్ జట్టు ఓడిస్తుందని న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ స్కాట్ స్టైరిస్ అంచనావేసాడు. శనివారంనుంచి ఆసియా కప్ ప్రారంభం అవుతుండగా టీమిండియా తన మొదటిమ్యాచ్‌లోనే చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది.

అయితే ఈమ్యాచ్‌లో భారత్ జట్టే గెలుస్తుందని ఇప్పటికే మాజీ క్రికెటర్లు చాలామంది తమ అంచనాలను ప్రకటించారు. ఇపుడు ఇదే జాబితాలో స్కాట్ స్టైరిస్ కూడా చేరాడు. భారత్ పాకిస్థాన్‌మధ్య దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ జరుగుతుంది. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు 14 సార్లుపోటీపడితే ఇందులో ఎనిమిది మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. మిగిలిన ఆరుమ్యాచ్‌లకుగాను ఐదింట పాక్ గెలిస్తే ఒకమ్యాచ్ ఫలితం రాలేదు. ఆదివారం జరిగే మ్యాచ్‌లో కూడా భారత్ జట్టే హాట్‌ఫేవరేట్ అని మాజీ క్రికెటర్లు చెపుతున్నారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌ను భారత్ జట్టు చిత్తుచేయగలదు. ఒక్కపాకిస్థాన్‌నే కాదు టోర్నీలో పోటీపడుతున్న మిగిలిన నాలుగు జట్లు కూడా భారత్‌ముందు నిలవలేవని టీమిండియాకి ఆ సత్తా ఉందని స్కాట్ స్టైరిస్ ప్రకటించాడు.



ఆట

## కౌంటీ క్రికెట్‌లోకి
## శుభమన్‌గిల్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌లోని కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో భారత బ్యాటర్ శుభమన్‌గిల్ అరంగేట్రంచేయడానికి సిద్ధం అయ్యాడు. కౌంటీల్లోని గ్లామోర్గాన్‌జట్టు తరపున ఆడేందుకు అంతా సిద్ధంచేసుకున్నాడు. వీసా క్లియరెన్స్ రాగానే వెళతాడని అంచనా. 2022లో మిగిలిన సీజన్‌పాటు గిల్ గ్లామోర్గాన్ తరపున ఆడటం లాంఛనమేనని తెలుస్తోంది. కౌంటీల్లో గిల్ అరంగేట్రంచేస్తే ప్రస్తుత సీజన్‌లో కౌంటీల్లో ఆడేందుకు ఒప్పందంచేసుకున్న ఏడో భారత క్రికెటర్‌గా గిల్ నిలుస్తాడు. గిల్‌కంటే ముందు ఛతేశ్వర్‌పుజారా ససెక్స్‌జట్టుకోసం, వాషింగ్టన్‌సుందర్ లాంకాషైర్‌తరపున, కృణాల్‌పాండ్యా రాయల్ లండన్‌కప్‌కోసం వార్విక్‌షైర్‌తరపున, కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో మహ్మద్ సిరాజ్, మిడిల్‌సెక్స్ తరపున ఉమేష్‌యాదవ్, కెంట్ జట్టుతరపున నవదీప్‌సైనీలు ఇప్పటికే ఒప్పందాలుచేసుకున్నారు. వీరిలో పుజారా, సుందర్, పాండ్యా, ఉమేష్‌యాదవ్, సైనీలు ఇప్పటికే అరంగేట్రంకూడా పూర్తిచేసారు. కౌంటీల్లో ఆడేందుకు రాహుల్‌ద్రావిడ్‌ప్రోద్బలం ఉన్నట్లు సమాచారం. క్రికెటర్లు టచ్‌పోకుండా ఉండేందుకు కౌంటీల్లో ఆడేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంగ్లండ్ పిచ్‌లపై రాణిస్తే వారి ఆటతీరు ఎంతో మెరుగుపడుతుందని వారి భావన. గతంలో రవిశాస్త్రి, సౌరవగంగూలీ తర్వాత కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో గ్లామోర్గాన్ తరపున ఆడిన మూడో ఇండియన్‌గా శుభమన్ గిల్ నిలుస్తున్నాడు. వెస్టిండీస్, జింబాబ్వే సిరీస్‌లలో గిల్ మంచి ఫామ్ చూపించాడు. జులైలో బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రీషెడ్యూలు టెస్టులో గిలక్ష్ రెండు ఇన్నింగ్స్‌లో 17, 4పరుగులుచేసి విఫలం అయ్యాడు. దేశీయ క్రికెట్‌లో రంజీట్రోఫీలో పంజాబ్‌తరపున 12 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడినగిల్ 1176 పరుగులుచేసాడు.

## మహిళల సింగిల్స్‌లో సైనా ఓటమి



**టోక్యో:** జపాన్ రాజధాని టోక్యోవేదికగా జరుగుతున్న బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు పతకం ఆశలు రేపటిన సీనియర్ షట్లర్ సైనా నెహ్వాల్ నిరాశ పరిచింది. మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో థాయిలాండ్‌కి చెందిన బుసానన్‌చేతిలో సైనా గురువారం పోరాడి ఓడింది.

ఇప్పటికే గాయం కారణంగా ఈ టోర్నీకి పివిసింధు దూరం కాగా తప్పకుండా పతకం గెలుస్తుందని అందరూ ఆశించిన సైనా నెహ్వాల్‌కూడా ఇంటిబాట పట్టింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యపతకం గెలుపొందిన సైనా నెహ్వాల్ గత రెండుమూడేళ్లుగా గాయాలకారణంగా చెప్పుకోదగిన ప్రదర్శన చేయలేకపోయింది. ఇటీవల ముగిసిన కామన్వెల్త్ గేమ్స్‌కి కూడా గాయం కారణంగా సైనా నెహ్వాల్ దూరం అయింది. ఈ నేపథ్యంలతో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో సత్తా చాటేలా కనిపించిన సైనా ఈరోజు మ్యాచ్‌లో 17:21, 21:16, 13:21 తేడాతో ఓటమి చవిచూసింది. నిజానికి మొదటి రెండుసెట్లలో బుసానన్‌కి సైనా గట్టిపోటీ ఇచ్చింది. ఇద్దరిమధ్య సుదీర్ఘ ర్యాలీలుకూడా నడిచాయి. కానీ చివరిసెట్‌లో సైనా తప్పిదాలు బుసానన్‌కి కలిసొచ్చాయి. ఇద్దరిమధ్య 64 నిమిషాలపాటు పోరుజరిగింది.

## కోబ్‌బ్రియాంట్‌కేసులో 31 మిలియన్ డాలర్ల పరిహారం



**లాస్‌ఏంజిల్స్:** అమెరికన్ బాస్కెట్ బాల్ దిగ్గజం కోబ్‌బ్రియాంట్ 2020లో హెలికాప్టర్ ప్రమా దంలో మృతిచెందిన సంగతి తెలిసిందే. లాస్‌ఏంజిల్స్ సబర్బన్‌లో పొగమంచుకారణంగా హెలికాప్టర్ కుప్ప కూలి మంటలు చెలరేగాయి. దీంతో బ్రియంట్ తోసహా ఆయన 13 ఏళ్లకూతురు జియానా దుర్మరణం చెందా రు. హెలికాప్టర్‌లో ఉన్న మరో ఎనిమిది మంది కూడా సజీవదహనం అయ్యారు. మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కలిపోయాయి. లాస్ ఏంజిల్స్ కౌంటీ డిప్యూటీస్‌తో అగ్నిమాపక అధికారులు అక్కడకు చేరుకుని ఫోటోలు తీసారు. ఆఫోటోలను సోషల్‌మీడియాలోషేర్‌చేయడంపై బ్రియంట్ భార్య వెనెస్సా ఎంతో మానసిక వేదనకు గురయింది. తన అనుమతిలేకుండా ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్‌చేయడంపై ఆమె దావావేసింది. బుధవారం దావాను పరిశీలించిన తొమ్మిది మందితోకూడిన ధర్మాసనం తీర్పును వెనెస్సాకు అను కూలంగా ఇచ్చింది. కోబ్‌బ్రియంట్ భార్యసహా మిగిలిన అందరికీ కలిపి లాస్‌ఏంజెల్స్ కౌంటీ 31 మిలియన్ డాలరనలపరి హారం చెల్లించాలని జ్యూరీ ఆదేశించింది. వెనెస్సా, బ్రియంట్‌కుటుంబంతోపాటు క్రిస్ చెస్టర్ ఆతనిభార్య సారా, కుమార్తెపేటన్‌కూడా ఈప్రమాదంలో మృతిచెందారు. మొత్తం పరిహారంలో వెన్సెకు 16 మిలియన్ డాలర్లు, చెస్టర్ కుటుంబానికి 15 మిలియన్ డాలర్లు చెల్లించాలని కౌంటీకి ఆదేశాలు జారీచేసారు. జ్యూరీ తీర్పు చదివిన వెంటనే వెనెస్సా బ్రియాంట్ భావోద్వేగంతో కన్నీటిపర్యంతం అయి కోర్టు ఆవరణనుంచి వెళ్లిపోయింది ఇన్‌స్టావేదికగా తన భర్త కూతురు జియానాఫోటోను షేర్‌చేస్తూ ఆల్‌ఫర్‌యు, ఐలవ్‌యు జస్టిస్ ఫర్‌కోబ్ అండ్ జిగి అని క్యాప్షన్ జతచేసింది.

## ఈక్విటీ సూచీలకు చివర్లో నష్టాలు



**ముంబై, ఆగస్టు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం రోజంతా లాభాల్లో కొనసాగినప్పటికీ, చివరి గంటలో అమ్మకాలు జోరందుకోవడంతో నష్టాల్లోముగిసాయి. దీంతో గత రెండు రోజుల వరుస లాభాలను బ్రేక్‌పడింది. మరోవైపు రూపాయి బలహీనత, చమురు ధరలు మరోసారి 100 డాలర్ల ఎగువకు చేరడం కూడా మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. నిఫ్టీ ఉదయం 17,679పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభమై, చివరికి 82.50పాయింట్లు నష్టపోయి 17,522.45పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ కూడా 310.71 పాయింట్లు క్షీణించి 58,774.72 పాయింట్లవద్ద నిలిచింది. మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టైటాన్ కంపెనీ, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్‌ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. డాలరుతో పోలిస్తే మారకంలో రూపాయి విలువ రూ.79.86 వద్ద స్థిరపడింది. థెర్మాక్స్ షేర్లు ఇంట్రాడేలో 5శాతానికిపైగా లాభపడ్డాయి. ఆర్‌బిఎల్ బ్యాంకు షేర్లు గత మూడు రోజుల్లో 23శాతం పెరిగింది. రూ.మూడు కోట్ల నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలపడమే దీనికి కారణం. ఐడిబిఐ బ్యాంకు షేర్లు 9శాతానికి పైగా పుంజుకున్నాయి. రూ.247 కోట్ల ఆర్డర్లు వచ్చిన నేపథ్యంలో పిఎస్‌పి ప్రాజెక్ట్స్ షేర్లు ఇంట్రాడేలో 6శాతానికిపైగా లాభపడ్డాయి.

## పిఎఫ్ మనీ గోల్ మాల్..రూ.వెయ్యి కోట్ల కుంభకోణం


**ముంబై, ఆగస్టు 25:** ఇపిఎఫ్ఒ కుంభకోణం ముంబైలోని కండివాలి ప్రాంతంలో ఉన్న ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో వెలుగులోకి వచ్చింది. కండివాలి పిఎఫ్ ఆఫీస్ సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ మచింద్ర బామ్నే, అప్పటి ఎయిర్‌లైన్ ఉద్యోగుల అక్రమ పిఎఫ్ క్లెయిమ్‌ల పరిష్కారంపై సస్పెండ్ చేయబడినట్లు తెలుస్తోంది. దీని కారణంగా ఉద్యోగులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు ఒక ఉన్నత అధికారి నియమించబడ్డారు. బామ్నే తన స్నేహపూర్వక ఎయిర్‌లైన్‌లోని చాలా మంది దేశీయ ఉద్యోగులను మోసం చేశాడు. అంతేకాకుండా ఈ కేసులో ఉన్న వ్యక్తులు



పలు డాక్యుమెంట్లను కూడా ధ్వంసం చేసి నకిలీ పేపర్లతో ఈ మోసానికిపాల్పడ్డారు. ఈ పెద్ద పిఎఫ్ రోపిడీ స్కామ్ 2019లోనే ప్రారంభమైనప్పటికీ, లాక్‌డౌన్ సమయంలో అది వేగవంతమైందని ఇపిఎఫ్ఒకు సంబంధించిన వర్గాలు వెల్లడించాయి. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఇపిఎఫ్ఒ జెట్ ఎయిర్‌వేస్ పైలట్‌లను సంప్రదించింది. వారిని తమ భారతీయ పాన్‌కార్డ్ వివరాలను అందించాలని కోరింది. బ్యాంకు వారు పిఎఫ్ డబ్బును తిరిగి ఇవ్వడానికి చెక్కులు అడుగుతున్నారు. విదేశీ పైలెట్లు కూడా తమ డబ్బు కావాలంటూ ఎయిర్‌లైన్ కంపెనీకి మెయిల్స్ పంపుతున్నారు. నిందితులు ఉద్యోగుల పిఎఫ్ డబ్బును తస్కరించేందుకు బోగస్ ఖాతాలు తెరచి, ఆపై జెట్‌ఎయిర్‌వేస్ సహా ఇతర కంపెనీల్లో క్లెయిమ్‌లను మోసపూరితంగా సెటిల్ చేసినట్లు ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యుడు ప్రభాకర్ బానాసురే తెలిపారు. ఈ నిబంధనల ఉల్లంఘన, పన్ను ఎగవేత కారణంగా ఇపిఎఫ్ఒ సుమారు రూ.1000 కోట్ల నష్టపోయినట్లు ఆయన వెల్లడించారు. నిందితులకు కఠిన శిక్ష పడుతుందని, ఈ విషయం ఇప్పటికే కార్మిక శాఖ మంత్రి దృష్టికి వెళ్లినట్లు ఆయన చెప్పారు. రూ.1000 కోట్లను ఇంటి దొంగలు మాయం చేసిన వ్యవహారంలో సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో జెట్ ఎయిర్‌వేస్ పిఎఫ్ ఖాతాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలని డిమాండ్ చేశానని ప్రభాకర్ బాణాసురే తెలిపారు.

## వేల కోట్ల పెట్టుబడులు కుమ్మరిస్తున్న వేదాంత

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మెటల్ ధరలు క్షీణిస్తున్నప్పటికీ ఈ యేడాది పెట్టుబడి వ్యయాలకు కోత పెట్టబోమంటూ వేదాంత లిమిటెడ్ స్పష్టం చేసింది. జింక్, ఆయిల్ అండ్ గ్యాస్, అల్యూమినియం వ్యాపారాల్లో భారీ ప్రణాళికల్లో ఉంది. రాబోయే రెండేళ్లలో సుమారు మూడు బిలియన్ డాలర్ల మూల ధనాన్ని వెచ్చించనున్నట్లు వేదాంత 57వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులనుద్దేశించి కంపెనీ చైర్మన్ అనిల్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 18 బిలియన్ డాలర్ల ఉంచి మరో ఎనిమిదేళ్లలో 100 బిలియన్ డాలర్ల కంపెనీగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా భారతదేశంలో ఇంటిగ్రేటెడ్ సెమీ కండక్టర్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటుకు ప్రపంచంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీదారులలో ఒకటైన ఫాక్స్‌కాన్‌తో వేదాంత ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా రెండులక్షల ఉద్యోగాలు లభించనున్నాయి. వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ వేదాంత లిమిటెడ్, దేశం అంతటా చమురు, గ్యాస్, జింక్, సీసం, వెండి, రాగి, ఇనుప ఖనిజం, ఉక్కు, అల్యూమినియం, పవర్ వ్యాపార



2022-23లో రెండు బిలియన్ డాలర్లు వెచ్చించనున్నట్లు వేదాంత తెలియచేసింది. దేశీయ మినరల్స్ అండ్ మెటల్స్ పరిశ్రమపై ఎన్‌ఎండిసి, ఫిక్కీ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో విషయాలు వెల్లడించారు.

## ఫేస్‌బుక్, వాట్సాప్‌లకు హైకోర్టు ఝలక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** తమ 2021 అప్‌డేటెడ్ ప్రైవసీ పాలసీపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) విచారణ చేపట్టడాన్ని సవాలుచేస్తూ వాట్సాప్, ఫేస్‌బుక్ దాఖలుచేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదని తేల్చి చెప్పింది. విచారణను కొనసాగించాలంటూ గతంలో ఏకసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పుతో డివిజన్ బెంచ్ ఏకీభవించిది. దీంతో సిసిఐ వాట్సాప్ కొత్త ప్రైవసీ పాలసీపై విచారణ కొనసాగించేందుకు మార్గం సుగమమైంది. 2021 జనవరిలో వాట్సాప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం, యూజర్లు వాట్సాప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీంతో దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకొంది. వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని కోరింది. ఐటి చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. చివరకు ఈ విషయంలో వెనక్కి తగ్గిన వాట్సాప్ పాలసీని నిలిపివేస్తున్నట్లు తెలిపింది.



## ఉద్యోగులకు టిసిఎస్ 100% వేరియబుల్ పే

**ముంబై, ఆగస్టు 25:** దేశంలోని మేజర్ ఐటి కంపెనీలన్నీ వేరియబుల్ పే విషయంలో ఉద్యోగులకు షాకివ్వగా దేశీయ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ టిసిఎస్ మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోంది. మొదటి త్రైమాసికంలో తన ఉద్యోగులకు 100శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లిస్తున్నట్లు స్పష్టం చేసింది. జూన్ త్రైమాసికంలో సీనియర్ ఉద్యోగులకు వేరియబుల్ పే రోల్ అవుట్‌ను టిసిఎస్ ఒక నెల ఆలస్యం చేసిందన్న నివేదికల నేపథ్యంలో టిసిఎస్ ఈ క్లారిటీ ఇచ్చింది. పలు నివేదికల్లో తెలిపినట్లు 2022-23 ఆర్థిక సంవత్సరం మార్చి-జూన్ త్రైమాసికంలో సి3ఎ, సి3బి, సి4, ఉద్యోగులకు వేరియబుల్ పే చెల్లింపు ఆలస్యం చేయడం లేదని తెలిపింది. సాధారణ ప్రక్రియ ప్రకారం వేరియబుల్ పే ఒకటి లేదా రెండు నెలల్లో చెల్లిస్తామని, ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేదని పేర్కొంది. 100శాతం చెల్లిస్తామని టిసిఎస్ ఉద్యోగులకు భారీ ఊరట నిచ్చింది. కాగా మార్జిన్‌లపై ఒత్తిడి, సప్లై చెయిన్‌సమస్యలు, టెక్నాలజీలో కొత్త పెట్టుబడుల కారణంగా ఇన్ఫోసిస్, విప్రోతో సహా ఇతర ఐటి మేజర్లు కూడా తమ ఉద్యోగుల వేరియబుల్ వేతనాన్ని తగ్గించడమో, లేదా ఆలస్యం చేసిందని వార్తలు వెలువడిన విషయం విదితమే. ముఖ్యంగా విప్రో సి-సూట్ స్థాయి ఎగ్జిక్యూటివ్‌లకు మేనేజర్ల వేరియబుల్ పేని కూడా నిలిపివేసినట్లు సమాచారం. ఫ్రెషర్స్ నుంచి టీమ్ లీడర్ల వరకు గ్రేడ్‌లలోని ఉద్యోగులు మొత్తం వేరియబుల్ పేలో 70శాతం మాత్రమే పొందనున్నారని తెలుస్తోంది.



# వాణిజ్యం

## ఎయిర్‌టెల్‌లో మిట్టల్ వాటా పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారతీ ఎయిర్‌టెల్‌లో చైర్మన్ సునీల్ మిట్టల్ తన వాటాను మరింత పెంచుకోబోతున్నారు. ఈ మేరకు సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న టెలికం కంపెనీ సింగ్‌టెల్‌కు ఎయిర్‌టెల్‌లో ఉన్న వాటా నుంచి 3.3 శాతం వాటాలను కొనుగోలు చేయనున్నారు. ఇది పూర్తిగా షేర్ల కొనుగోలు ఒప్పందం. దీని విలువ దాదాపు రూ.12,895 కోట్లు. ప్రమోటర్ సంస్థ భారతీ టెలికం పేరు మీదుగా ఈ ఒప్పందాన్ని పూర్తిగా చేయనున్నారు. 90 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తికానున్నట్లు సమాచారం. దీంతో కంపెనీలో మిట్టల్ కుటుంబ వాటా 24.13 శాతానికి చేరనుంది. సింగ్‌టెల్, భారతీ గ్రూప్ గత రెండు



దశాబ్దాలుగా వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. అయితే సింగ్‌టెల్ తమ వ్యాపార విస్తరణ, 5జి అమలు కోసం మూల ధన పెట్టుబడి అవసరాల నిమిత్తం కొన్ని సంస్థల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా ఎయిర్‌టెల్‌లో వాటాలను విక్రయిస్తోంది. భారతీఎయిర్‌టెల్ ప్రమోటర్ కంపెనీ అయిన భారతీ టెలికంలో మిట్టల్ కుటుంబానికి నేరుగా 6.04శాతం, సింగ్‌టెల్‌కు 13.8శాతం వాటాలున్నాయి. తాజా ఒప్పందం తర్వాత ఎయిర్‌టెల్‌లో సింగ్‌టెల్ వాటా 29.7శాతానికి చేరుతుందని కంపెనీ పేర్కొంది. దీంట్లో 19.2 శాతం పరోక్షంగా భారతీ టెలికం ద్వారా, 10.5శాతం నేరుగా ఎయిర్‌టెల్‌లో వాటాలుంటాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఎయిర్‌టెల్ ప్రస్తుత మార్కెట్ టర్నోవర్ రూ.4.15 లక్షల కోట్లుగా ఉంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 97 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 119 |
| విత్ స్కిన్ | (with skin) | 173 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 196 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 3rd Mile Stone Renigunta Road, Tirupati-517506 Ph No :2238770, Fax:08772238790, RNI NO.64860/96, Editor: *Damerla Sai Baba, * Responsible for Selection of News under the PRB Act, Regd.:No.H/H.T.P/57, Postal Licence/TRP104/2006/2008 Surcharge:Delhi:40